తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 17, నవంబర్ 2022 | 16 పేజీలు






2లో...

## ఊట్కూరు గ్రామాన్ని సందర్శించి అఖిల భారత సర్వీసెస్ అధికారుల బృందం



# తడి లేదు.. పొడి లేదు..!

**అలంకార ప్రాయంగా సెగ్రిగేషన్ షెడ్లు**
**పంచాయతీల్లో తయారు కాని సేంద్రీయ ఎరువులు**
**సేకరిస్తున్న తడి, పొడి చెత్త వృథా**

శాలిగౌరారం, ప్రభాతవార్త : పల్లెల్లో సేంద్రీయ ఎరువులు తయారు చేసి వాటి ద్వారా పంచాయతీలు ఆదాయాన్ని పొందాలన్న లక్ష్యంతో తెలంగాణ సర్కారు ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పల్లెల్లో సేంద్రీయ ఎరువుల తయారీ పక్కదారి పడుతోంది. నిర్మాణం పూర్తయ్యేంత వరకు హడావిడి చేసిన అధికారులు పూర్తి అయిన తరువాత వాటి సంగతి మర్చిపోయారు. ఈ షెడ్లలో సేంద్రీయ ఎరువులు తయారీ చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ పంచాయతీ పాలకవర్గాలు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



2లో..



## సిగరెట్ అమ్మకాలపై.. ఆంక్షలు

ప్రభాతవార్త ప్రతినిధి - నల్లగొండ: దేశంలో సిగరెట్ల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం మరిన్ని ఆంక్షలు తేనున్నది. ఈ మేరకు ముసాయిదా సిద్ధమైంది. 2015 చట్టం ద్వారా 18 ఏళ్ళ వయస్సు నిండని వారికి విక్రయాల నిషేధమనే నిబంధన ఇప్పటిదాకా అమలులో ఉండగా.., దీన్ని 21 ఏళ్ళకు పెంచారు. అంతేకాకుండా లూజ్ సిగరెట్లను కూడా విక్రయించకూడదని నిర్దేశించారు.



- 21 సంవత్సరాల లోపు వారికి విక్రయించరాదు
- ఇకపై స్మోకింగ్ జోన్ల కేటాయింపు
- అక్రమ తయారీ కేంద్రాలపై నిఘా
- చట్టాన్ని పగడ్బందీగా అమలు చేసేందుకు కృషి

## ఆదర్శ మున్సిపాలిటీగా నకిరేకల్

**ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

నకిరేకల్, నవంబర్ 16 ప్రభాతవార్త

నకిరేకల్ పట్టణాన్ని సుందరీకరణ, అభివృద్ధి లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మినీ స్టేడియంలో ఉదయం కాలినడకన స్టేడియం పరిసరాలను పరిశీలించి స్టేడియంలో ప్యూరిఫైడ్ తాగు నీటి వసతి కల్పించాలని ఆదేశించారు. వాలీబాల్ నెట్స్, బాల్స్ ఇప్పిస్తానని చెప్పారు. స్టేడియంలో మెత్తటి మట్టి పోయించాలని మున్సిపల్ చైర్మన్‌కు సూచించారు. స్టేడియంలోకి మలిపిన డ్రైనేజ్‌ని 100 పడకల ఆసుపత్రి నిర్మాణం తరువాత స్టేడియం లోపలకు మురుగు నీరు రాకుండా డ్రైనేజీ లేకుండా చేస్తామని చెప్పారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను పరిశీలించారు. యువకులకు పోలీస్ ఉద్యోగాల కొరకు ఈవెంట్స్ (లాంగ్ జంప్) కొరకు

2లో...



## కార్మికుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్**

3లో...



## శివాలయాన్ని పరిరక్షించాలి

**స్వాముల ధర్నా ● డీఎస్పీ నచ్చచెప్పడంతో విరమణ**

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 16

హాలియా పట్టణంలో ఎడమ కాల్వ పక్కన పిట్టల శంకర్ అధ్వర్యంలో దాతల సహకారంతో నిర్మించిన జడల రామలింగేశ్వరస్వామి అలయం నిత్యం వివాదాలకు నిలయంగా మారింది. అలయ ధర్మకర్త పిట్టల శంకర్ శ్రీమతి భవాని అలయంలో నిత్య పూజలు జరగకుండా అనుక్షణం అడ్డుకుంటూ అక్కడ పూజలకు విచ్చేసిన భక్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అరోపిస్తూ హాలియాలోని పురప్రముఖులకు హైకోర్టు నుంచి గుడిమాదే అని ఎవరూ చందాలు ఇవ్వలేదని అంటూ నోటీసులు పంపుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బుధవారం హాలియా ఎడమ కాల్వకట్ట బ్రిడ్జిపై గురుస్వాములు, అయ్యప్ప, భవాని, అంజనేయ, దత్తాత్రేయ, శివభక్తులు ధర్నా నిర్వహించారు. స్వాములపై అక్రమ ఫిర్యాదుతో పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేశారని అగ్రహం వ్యక్తం చేశారు. అంతకు ముందు వినూత్నంగా గుడికి సాకారం అందించిన దాతల పేర్లు వారు ఇచ్చిన మొత్తాన్ని పేర్కొంటూ ఫ్లెక్సీతో ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు.

16లో...




# తడి లేదు... పొడి లేదు...!

(మొదటి పేజీ తరువాయి..)

లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ షెడ్లు వృధాగా ఉంటున్నాయి. ఉన్నతాధికారులు సైతం అటు వైపు దృష్టిసారించకపోవడంతో అసలు లక్ష్యం నెరవేరడం లేదు. మండలంలోని అనేక పంచాయితీల్లో సేంద్రీయ ఎరువుల కోసం వినియోగించాల్సిన ఈ షెడ్లను ఇతర పనులకు వినియోగిస్తున్నారు. కొన్ని గ్రామపంచాయితీల్లో తయారు చేస్తున్న ఎరువులను ఎక్కడ విక్రయించాలో తెలియక సర్పంచ్‌లు ఇబ్బందులు పడుతున్నారు. ఇంటింటి చెత్త సేకరణకు పారిశుద్య కార్మికులు రిక్షాలతో పాటు ట్రాక్టర్‌లను కూడా అందజేసింతది. దీంతో పంచాయితీలో రోజువారీగా కార్మికులు ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్తను సేకరిస్తున్నారు. ఈ చెత్తను ఒక దగ్గర పోగు చేయడానికి ఉపాధి హామీ నిధుల ద్వారా ప్రత్యేకంగా సెగ్రిగేషన్ షెడ్ల నిర్మాణాన్ని చేపట్టింది. అన్ని గ్రామాల్లో నిర్మించిన ఈ షెడ్లలో సేకరించిన చెత్తను వేర్వేరు చేసి తడి చెత్తతో సేంద్రీయ ఎరువులను తయారు చేయడం, పొడి చెత్త లభించే ప్లాస్టిక్, ఇనుము తదితర వస్తువులను విక్రయించాల్సి ఉంటుంది. పొడి చెత్తను విక్రయించడం ద్వారా పంచాయితీకి ఆదాయం సమకూర్చుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. సేంద్రీయ ఎరువులను కూడా స్థానికంగా రైతులకు విక్రయించి ఆదాయం రాబట్టుకోవాలని సూచించారు. మండల పరిధిలోని 24 గ్రామపంచాయితీలు ఉండగా చాలా చోట్ల సేంద్రీయ ఎరువు తయారు చేయకపోవడంతో అసలు లక్ష్యం నెరవేరడం లేదు. కొన్ని చోట్ల కాలక్షేపం కోసం వినియోగిస్తున్న కొన్ని గ్రామపంచాయితీల్లో తయారు చేసిన ఎరువులను పల్లె ప్రకృతి వనాలకు వాడుతున్నారు. కొన్ని గ్రామాల్లో గ్రామానికి దూరంలో రోడ్డు పక్కన ఖాళీ స్థలాల్లో చెత్తను తగులబెడుతున్నారు. ఇలా చేయడం ద్వారా ప్రభుత్వం ఆశించిన లక్ష్యం, అసలు ఉద్దేశ్యం నెరవేరడం లేదని అభిప్రాయం వ్యక్తమవుతుంది. అధికారులు కూడా ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోవడం లేదు.

# సిగరెట్ అమ్మకాలపై ఆంక్షలు

(మొదటి పేజీ తరువాయి..)

బార్లు, రెస్టారెంట్లు, విమానాశ్రయాల్లో పొగత్రాగేవారికోసమని ప్రత్యేక గదులు పెట్టి "స్మోకింగ్ జోన్" ఏర్పాటు చేసేవారు. ఇకపై ఈ వెసులుబాటు కూడా ఉండదు. ఎలాంటి బహిరంగ ప్రదేశాల్లోనూ అవకాశం ఇవ్వరు. దేశంలో ఇప్పటికే అనుమతింపబడిన సిగరెట్ల కంపెనీలకు చెందిన ఉత్పత్తి, డిస్ట్రిబ్యూషన్, సప్లయ్, ఇలా ఏ విభాగమైనా సరే పత్రికల్లో లేదా హోర్డింగుల్లో ప్రకటనలు (ఎడ్వర్టయిజ్‌మెంట్లు) ఇవ్వకూడదు. అంతే కాకుండా ఈ సిగరెట్ల తయారీలో ప్రభుత్వ అనుమతులు లేకుండా సాగుతున్న తయారీ వినియోగంమీద కూడా కొత్త చట్టంలో ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇదే చాలా ప్రధానమైంది. ఎందుకంటే సర్కార్ ఖజానాకి సాలీనా కోటానుకోట్ల ఆదాయానికి ఈ చీకటి ఉత్పత్తి గండి కొడుతున్నట్లు చెబుతున్నారు. దీన్ని లోతుగా అధ్యయనం చేయగా..,సర్కార్‌కే దిమ్మతిరిగే విషయాలు వెలుగులోకి వచ్చాయట. ఆ ఆసక్తికర పర్యవసానాలేంటో ఒక్కసారి గమనిద్దాం.

**అనధికారిక సిగరెట్ల తయారీ అనర్థాలు తెస్తున్నది :**

భారతదేశ వ్యాప్తంగా ప్రతీ ఏటా జరుగుతున్న పొగాకు వినియోగంలో సిగరెట్ల తయారీ వాటా కేవలం 9 శాతం మాత్రమే. తత్తిమా 91శాతం పొగాకు ఉత్పత్తి యావత్తూ చూయింగ్ టొబాకో, బీడీలు, ఖైనీలు, అక్రమ సిగరెట్ల తయారీ వంటి వాటికే వాడుతున్నారు. ఈ 91 శాతం వాటాలో దొంగ సిగరెట్ల షేర్ 21 శాతానికి పైబడి ఉంటున్నదని ఆందోళన పడుతున్నారు. ఎందుకంటే అనుమతులున్న సిగరెట్ల కంపెనీ ఉత్పత్తులమీద మాత్రమే మనకు పన్నుల రూపంలో ఆదాయం వస్తుంది. కానీ లెక్కల్లోకి రాని చీకటి వ్యాపారంతో మన ఖజానాకి పెద్దచిల్లు పడుతున్నదన్నమాట. ఈ లావాదేవీలను కూడా చూద్దాం. దేశంలో పండే మొత్తం పొగాకులో కేవలం 9 శాతం మాత్రమే సిగరెట్ల తయారీకి వాడుతున్నారు. కానీ మిగిలిన 91శాతం టొబాకో ప్రొడక్ట్‌ల మీద వచ్చే పన్నుల కన్నా..,కేవలం ఈ 9శాతం వినియోగంమీదనే 41 రెట్ల ఆదాయం సమకూరుతున్నదట. 1981-1982 గణాంకాల ప్రకారం దేశీయ పొగాకు ఉత్పత్తిలో సాలీనా సిగరెట్ల తయారీకి 86 మిలియన్ కిలోలను వినియోగించగా, అదే 1919-1920 ఆర్థిక సంవత్సరానికల్లా ఇది కేవలం 56 మిలియన్ కిలోలకు పడిపోయి.., -35శాతంగా నమోదయింది. అదే సమయంలో 1981-1982లో (సిగరెట్లకు పోగా మిగిలిన 91 శాతం పొగాకు ఉత్పత్తి) 320 మిలియన్ కిలోలుండగా, అదే 2019.2020 నాటికల్లా ఏకంగా 537 మిలియన్ కిలోలకు ఎగబాకింది. ఇక్కడ 68శాతం అదనపు వృద్ధిరేటు నమోదయింది. దీన్ని బట్టి అర్థమవుతున్నదేమంటే ముడి పొగాకు వాడకం మాత్రం పెరిగింది. అధికారిక సిగరెట్ల తయారీ వినియోగపు శాతం బాగా పడిపోయింది. దీని వెనుక పెద్ద చీకటీ వ్యాపారం నడుస్తున్నదని, పెద్దఎత్తున లైసెన్స్‌లేని సిగరెట్ల తయారీ..,వినియోగం విపరీతంగా పెరిగి, నియంత్రణ లేకపోవడం వల్ల పన్నుల్లో భారీ కోతలు పడుతున్నాయని సర్కార్ గ్రహించింది. సాలీనా ప్రపంచ సిగరెట్ వినియోగం 69శాతం ఉండగా, ఇందులో భారతదేశపు వాటా కేవలం 2 శాతంగా చూపించారు. ఐతే ఈ నివేదికలు పూర్తిగా వాస్తవిక విరుద్ధం. కేవలం అధికారిక సిగరెట్ కంపెనీల ఆడిటింగ్స్ ఆధారంగా మాత్రమే ఈ గణాంకాలు తీస్తారు. చీకటి ఉత్పత్తి దారుల వ్యాపారం ఇందులోకి రాదు. అందువల్ల రెవెన్యూమీద కోలుకోలేని దెబ్బ పడుతున్నదట. 2011-2012 ఆర్థిక సంవత్సరంలో సిగరెట్లమీద మన దేశానికి ఏటా 152.86బిలియన్ ఇండియన్ రూపీస్ ఆదాయం కాగా, అది 2019-2020 నాటికల్లా 348.34 ఐబిఆర్ కి చేరింది. ఈవృద్ధిరేటు చాలదని, ఇదింకా బాగా పెరగాలని ఆర్థిక నిపుణులు ప్రభుత్వానికి నివేదించారు. అక్రమ సిగరెట్ల తయారీలపై గట్టి నిఘా పెట్టాలని తాజా ముసాయిదాలో పొందుపరిచారు. అలానే నిబంధనలన్నీ కట్టుదిట్టంగా అమలయ్యేలా క్షేత్రస్థాయిలో అనేక మార్పులు తేవాలని కూడా నిర్దేశించారు.

# దళిత బంధు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి



**జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా**

**భూపాలపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త**

దళితబందు లబ్ధిదారులు లాభదాయకమైన యూనిట్లను ఎంపిక చేసుకునే విధంగా సంపూర్ణ అవగాహన కలిగించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా సంబందిత అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రగతిభవన్‌లోని సమావేశ మందిరంలో దళితబందు సలహాదారు వి లక్ష్మారెడ్డితో కలసి సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా సమావేశ మందిరంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 500 లబ్ధిదారులకు పథకం అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని, భూపాలపల్లి జిల్లాలో దాదాపు 800 మందికి పథకం అమలు చేస్తామని తెలిపారు. రాబోయే పథకం యూనిట్ల ఎంపిక సమయంలో రవాణా రంగానికి చెందిన యూనిట్లను గణనీయంగా తగ్గించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతమైన ఇతర రంగాల దళితబందు ఉదాహరణలను విస్కృత ప్రచారం చేయాలని, ఇతర జిల్లాల అధికారుల సమన్వయంతో డిపిఆర్‌లు తయారు చేసి పని చేయాలని సూచించారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రపంచ వ్యాప్తంగా ఆదాయాలు తగ్గిపోతున్న నేపద్యంలో పెద్దపెద్ద కంపనీలు తమ ఉద్యోగాలను తొలగిస్తున్నాయని, అటువంటి క్లిష్ట పరిస్థితులలో సైతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబందు పథకంను పూర్తిస్థాయిలో విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దళితబందు సలహాదారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్ష నిర్వహించుటకు యాప్ రూపొందించి రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలిచిందని ప్రశంసించారు. వ్యవసాయ శాఖ ఫుడ్ ప్రాసెసింగ్‌లో జిల్లాలో మంచి అవకాశాలు ఉన్నాయని, పాల ఉత్పత్తి పెంచాల్సిన అవసరం ఉందని, హార్టీకల్చర్, మత్స్యశాఖ సంబందిత యూనిట్లను ఏర్పాటు చేయటం వలన మంచి మార్కెట్ అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో ఈడి ఎస్సీ కార్పోరేషన్ వెంకటేశ్వర్‌రావు, డిఆర్‌డిప పిడి పురుషోత్తం, జడ్పీ సీఈఓ రఘువరన్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 'జన్ జాతీయ గౌవర దివస్' లో పీఓ అంకిత్

**ఏటూరు నాగారం, నవంబర్ 16 ,ప్రభాతవార్త:**

స్థానిక ఐటీడీఏ ద్వారా ఈనెల 15 నుంచి 17 వరకు జరిగే జన్ జాతీయ గౌరవ దివస్ కార్యక్రమంలో బుధవారం కొమరం భీం స్టేడియంలో గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు మరియు గిరిజన కళాకారులచే నిర్వహించిన జానపద పాటలు, నృత్యాలను పీవో అంకిత్ వీక్షించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, ఎస్‌వో రాజ్ కుమార్, ప్రభాకర్ , తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# శివాలయాన్ని పరిరక్షించాలి

(మొదటి పేజీ తరువాయి..)

అలయ ధర్మకర్త చందాల రూపంలో వచ్చిన సొమ్ముతో ఎడమ కాల్వకట్ట పక్కన ఇళ్లు నిర్మించుకున్నాడని ఇళ్లను తొలగించాలని నిరసించారు. ఎడమ కాల్వ బిడ్జిపై సుమారు 4 గంటల సేపు ధర్నా నిర్వహించడంతో భారీగా ట్రాఫిక్ జాం అయింది. హాలియా సీఐ సురేష్‌కుమార్ , ఎస్.ఐ. క్రాంతికుమార్ ధర్నా ప్రదేశానికి చేరుకొని వారికి నచ్చచెప్పినా వినకపోవడంతో చివరకు మిర్యాలగూడ డీఎస్పీ వెంకటేశ్వరరావు , మున్సిపాల్ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి అక్కడకు చేరుకొని స్వాములు ఖరోపణలపై పైఅధికారుల దృష్టికి తీసుకువచ్చి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో స్వాములంతా అందోళన విరమించారు. ఇప్పటికైనా అధికారులు శివాలయ పరిరక్షణకు చర్యలు చేపట్టకపోతే అందోళన మరింత ఉదృతం చేస్తామని స్వాములు పేర్కొన్నారు. ధర్నాలో స్వాములు కుందూరు వెంకట్‌రెడ్డి, వజ్ర వెంకట్‌రెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, అశోక్‌రెడ్డి, మురళి స్వాములు పాల్గొన్నారు.

# ఊట్కూరు గ్రామాన్ని సందర్శించి అఖిల భారత సర్వీసెస్ అధికారుల బృందం

**నిడమనూరు, నవంబర్ 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఊట్కూరు గ్రామాన్ని బుధవారం అఖిల భారత సర్వీసెస్‌కు చెందిన అధికారుల బృందం సందర్శించి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, కులవృత్తుల స్థితిగతులను స్వయంగా ప్రజలతో మమేకమై తెలుసుకున్నారు. అదే విధంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. తదుపరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి పూర్తి వివరాలను, ధాన్యం కొనుగోలు సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఎస్ అధికారుల బృందం సభ్యులు రవీష్‌కుమార్, మహేంద్ర త్రిపాఠి, రిషబ్‌శర్మ, ఎంపిడివో ప్రమోద్‌కుమార్, ఎపిడి నాగయ్య, క్లస్టర్ టిఎ నర్సింగ్ విజయ్‌కుమార్, పంచాయితీ కార్యదర్శులు అహల్య, జానయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ జానయ్య, అంగన్‌వాడీ టీచర్ అన్నపూర్ణ, ఎఎన్‌ఎం అనురాధ, ఆశా వర్కర్లు, ఎఈవో మహేష్, సీసీ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ మున్సిపాలిటీగా నకిరేకల్

(మొదటి పేజీ తరువాయి..)

ఇసుక పోపిస్తామన్నారు.ఆర్ట్ ఆఫ్ లివింగ్ కార్యకర్తలు సుదర్శన క్రియఖి గురించి వివరించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాన్ని మరింత సుందర పట్టణంగా తీర్చిదిద్దుకుని భావితరాలకు అద్భుతమైన పట్టణాన్ని అందించడం సాధ్యమవుతుందన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత నాదే అని ఆయన అన్నారు. పట్టణంలో పారిశుధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

# సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**జిల్లా కలెక్టర్ కె. శశాంక**

**మహబూబాబాద్, నవంబర్ 16, ప్రభాతవార్త:**



అనునిత్యం ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శ్రమిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా జర్నలిస్టులు నిలుస్తున్నారని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జర్నలిస్టులను అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారానికి చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో మూల స్థంభాలుగా నిలుస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజిని సందర్శించిన కలెక్టర్

**భూపాలపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజిని బుధవారం జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా సందర్శించారు. డిసెంబర్, జనవరి నెలలో కళాశాలకు నాక్ గుర్తింపు నిమిత్తం ప్రత్యేక బృందం వస్తున్న సందర్భంగా కాలేజిలో అవసరమైన అదనపు సదూపాయాల కల్పనకై ఏర్పాటు చేసిన సమావేశంకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో మౌలిక సదూపాయాల కల్పన గురించి విద్యా సంబందిత అంశాలపై ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యాంప్రసాద్ మరియు అద్యాపక బృందంతో చర్చించి పరిష్కారం కొరకై సంబందిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## అభివృద్ధికి ఆకర్షితులై టీఆర్ఎస్ పార్టీలో చేరికలు

### నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, నవంబర్ 16 ప్రభాతవార్త

టీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ మున్సిపాలిటి 5,6,18వ వార్డుల నుండి గిద్దె అంజయ్య, వంటపాక వెంకటమ్మల ఆధ్వర్యంలో 80 కుటుంబాలు ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ టీఆర్ఎస్ కార్యకర్తకుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంద న్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు.



ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపు రేఖలు మారిపోయాయన్నారు. నకిరేకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. టీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో జిల్లా లలిత, పెరక సైదమ్మ, ముస్కు వెంకటమ్మ యతకుల నిర్మల వంటేపాక కళమ్మ తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలను వెలికితీయడంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిది

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 16ః చీ

ప్రజా సమస్యలను వెలికితీయడంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిదని జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, హాలియా మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, టీఅర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్ అన్నారు. బుధవారం జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా హాలియాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్, జర్నలిస్టులను శాలువాలతో వేరు వేరుగా ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండేది పత్రికా రంగమే అని అన్నారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పేలపూడి బాలకృష్ణ, చాపల శ్రీను, అలుగుల వెంకట్‌రెడ్డి, సముద్రాల దామోదర్, చవ్వా వెంకట్‌రెడ్డి, సత్యనారాయణరాజు, రమణ, సైదులు, పగడిమర్రి నగేష్, నామా



లింగయ్య, శ్రీనివాస్, ఎండీ కరీం, ఎండీ అబ్రహార్, శ్రీకాంత్, నాయకులు టీఅర్ఎస్ మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, పిడిగం నాగయ్య, మర్ల చంద్రారెడ్కిడ, బోనూతల నరేందర్, సత్యం, రాంబాబు, కాంగ్రెస్ నాయకులు పిల్లి అంజనేయులు, మజార్ మొయినుద్దీన్, నకిరేకంటి సైదులు, తక్కెళ్లపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వర్కర్లకు కనీస వేతనాలు అందించాలి

చిట్యాల, నవంబర్ 16 ప్రభాతవార్త

మున్సిపల్ వర్కర్లకు కనీస వేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలని, అర్హత కలిగిన వారందరినీ పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలో మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర మహాసభల సందర్భంగా జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించగా ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఆదివారం సెలవు ఇవ్వాలని, కార్మికులందరికీ మున్సిపల్ కార్యాలయం నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభల సందర్భంగా గత మూడు సంవత్సరాల నుండి పోరాడి సాధించుకున్న హక్కులు భవిష్యత్ డిమాండ్లపై ఏ రకమైన పోరాటాలు నిర్వహించాలో మహాసభలో చర్చించి నూతన



కమిటీని ఎన్నుకుని భవిష్యత్ కార్యాచరణలో ముందుకు సాగుతుందన్నారు. కార్మికుల హక్కులను సిఐటియు ద్వారానే సాధించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకట్‌రెడ్డి, రుద్రవరం నరసింహ, పాల లక్ష్మయ్య, బాకీ అండాలు, జడల నరసింహ, రుద్రవరం అండాలు, పిల్లి కవిత, పాల యమున, జిట్ట మణెమ్మ, జలపాల జ్యోతి, మేడి శోభ, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకే నా జీవితం అంకితం : మాజీ ఎమ్మెల్యే వేముల

కేతేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దీవెనలే మనకు శ్రీరామరక్ష అని, నా చివరి రక్తపు బొట్టు వరకు ప్రజా సేవకే నా జీవితం అంకితమని మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం పేరొ ్కన్నారు. బుధవారం మండల పరిధిలోని చెర్కుపల్లి గ్రామానికి చెందిన పార్టీ నాయకులు అల్లి పరమేష్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని జ్యోతి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సేవలో నిమగ్నమైన వారి కష్టాలను తన కష్టాలుగా భావించే వ్యక్తులకు ఎల్లప్పుడూ ప్రజా దీవెన ఉంటుందన్నారు. జీవితంలో ఎప్పుడైతే కష్టాలను అధిగ ్మిస్తావో నీ విజయానికి అదే తొలిమెట్టుగా భావించాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తన శాయశక్తులా నియోజకవర్గ అబి వృద్ధికి నడుం బిగిస్తానన్నారు. ఎవరూ అధైర్యపడవద్దనా ్నరు. ఈ కార్య క్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, సర్పం చ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## లంపీస్కిన్‌తో తల్లడిల్లుతున్న మూగ జీవాలు

మర్రిగూడ, నవంబర్ 16 ప్రభాతవార్త



మూగ జీవాలకు లంపీస్కిన్ వ్యాధితో తల్లడిల్లుతున్నాయి. మనుషులు, వృక్షాలు కాకుండా పశువుల బారిన ఇదొక రకమైన వ్యాధి వేధిస్తున్నట్లు రైతులు వాపోతున్నారు. ఇందు కోసం పశు వైద్యాధికారులు ఇప్పటి వరకు 18 పశువులకు పైగా చికిత్స నిర్వహించినట్లు తెలిపారు. ఎక్కువగా ఈగలు, దోమలు, క్రిమికీటకాల వలన వ్యాధి సంక్రమిస్తుందని వైద్యాధికారులు తెలుపుతున్నారు. చర్మం, గంగడోలు నీరు వచ్చి వాపు రావడంతో పాటు నొప్పులు, మేత మేయకపోవడం వంటి లక్షణాలతో పశువులు వేధనకు గురవుతున్నట్లు తెలిపారు. ఇందు కోసం ఇప్పటి వరకు తిరుగండ్లపల్లి, కమ్మగూడ, శివన్నగూడెం, కొండూరు గ్రామాలలో వైద్యాధికారి స్వామి, సహాయకుడు ఎల్లేష్, గోపాలమిత్ర సిబ్బందితో సహా వ్యాధి నివారణకు చర్యలు చేపడుతున్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నేత దైద రవీందర్

నకిరేకల్, నవంబర్ 16 ప్రభాతవార్త



నకిరేక్ మండలంలోని తాటికల్ గ్రామంలో గల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ సందర్శించారు. ఈసందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ సమస్యలు వివరిస్తూ ప్రతి ఎకరాకు 80 బస్తాల వడ్లు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, ఈ ఖరీఫ్ లో 80 నుంచి 90 బస్తాల వడ్లు దిగుబడి వచ్చిందని, నత్తనడకన సాగుతున్న ధాన్యం కొనుగోళ్లు అని వాపోయారు. కొంచెము నలుపు వచ్చిన వడ్లు కొనడం లేదని రైతులు దైదకు వివరించారు. ప్రభుత్వం ఇట్టి సమస్యలు పరిశీలించి ఎకరాకు 90 బస్తాల వరకు కొనుగోలు చేయాలని , కొంచెం నలుపు వచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలని, కొనుగోళ్లు వేగవంతం చేయా లని దైద రవీందర్ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాటికల్ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటేష్ , బోసు, వెంకన్న, లింగయ్య, యం.డి యూసుఫ్ , చెనగోని రాజశేఖర్‌గౌడ్, పందిరి సతీష్ , గ్రామ మహిళా రైతులు పాల్గొన్నారు.

## మునుగోటి ముత్యాలకు ఘన నివాళి

చిట్యాల, నవంబర్ 16 ప్రభాతవార్త



చిట్యాల నాయిబ్రాహ్మణ సేవా సంఘం మాజీ మండల అధ్యక్షుడు మునుగోటి ముత్యాలు 12వ వర్ధంతి సందర్భంగా బుధవారం పట్టణశాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా నాయిబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చికిలంమెట్ల అశోక్ పాల్గొని మాట్లాడుతూ సంఘ సమస్యల కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సేవా సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి అమరోజు శ్రీరాములు, వావిళ్ల కృష్ణయ్య, చికిలంమెట్ల వెంకటయ్య, సైదులు, మునుగోటి మహేష్, అమరోజు మధుసూదన్, మహాలింగం, వేముల గిరి, అమరోజు సురేష్, అమరోజు శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం

చిట్యాల రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త



మండలంలోని పెద్దకాపర్తి గ్రామశివారులో జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జాతీయ రహదారిపై నుండి వెళ్తున్న విద్యుత్ తీగలకు మరమ్మత్తులు చేపడుతుండడంతో జాతీయ రహదారికి ఇరువైపులా సాయంత్రం కొద్దిసేపు వాహనాలను సిబ్బంది నిలిపివేశారు. దీంతో సుమారు రెండు కిలోమీటర్ల మేర వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొద్ది సేపటి తరువాత వాహన రాకపోకలు యధావిధిగా కొనసాగాయి.

## కుక్కల దాడిలో గేదె మృతి

చిట్యాల రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త

గేదెపై కుక్కలు దాడి చేసి అక్కడికక్కడే చంపేసిన ఘటన మండలం వెలిమినేడు గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన రైతు దుర్గం లింగస్వామి తన పాడి గేదేను రోజులాగే ఇంటి ముందు కట్టివేశాడు. దీంతో బుధవారం తెల్లవారుజామున లేచి చూసే సరికి కుక్కలు గేదెపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చడంతో అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ. 50 వేలు ఉంటుందని రైతు తెలిపారు.

## సాయివికాస్ కళాశాలలో రక్తదాన శిబిరం

*కోదాడ టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త*



స్థానిక శ్రీసాయి వికాస్ డిగ్రీ కళాశాలలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని, రక్తదానాన్ని మించిన సేవ మరొకటి లేదన్నారు. మరో అతిథి డాక్టర్ శ్రీపతిరెడ్డి విద్యార్థులకు రక్తదానం పట్ల అవగాహన కల్పించారు. అదే విధంగా కళాశాలలో గతంలో కూడా పలుమార్లు రక్తదాన శిబిరాలు నిర్వహించినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేముల నాగేశ్వరరావు, తిరుమల హాస్పిటల్ సిబ్బంది, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మేనేజర్, సిబ్బంది, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పాషా, చిలకా రమేష్, అధ్యాపకులు గంగాధర్, శ్యాంసుందర్‌రెడ్డి, ప్రసాద్, జిఎస్‌ఎన్‌రెడ్డి, శ్రీనివాస్, విజయభాస్కర్, రాఘవేంద్ర, రవీందర్, కల్పన, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

*మునగాల, నవంబర్ 16 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండల కేంద్రంలో ఈ నెల 20, 21 తేదీలలో యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మహాసభల వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు బాలరాజు, ప్రధాన కార్యదర్శి విక్రమ్‌రెడ్డిలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ నిరంతరం పోరాడుతుందన్నారు. ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతుల షెడ్యూలును ప్రకటించాలని కోరారు. జిల్లా సభలకు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నందున ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. సీతారామరాజు, ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, గోవర్ధన్, కరుణాకర్, లక్ష్మణాచారి, నరసింహారెడ్డి, సుభాష్ చంద్రబోస్, వెంకటాచారి, అరుణకుమారి, వాణి, పార్వతీబాయ్ పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల్లో పాటది ప్రముఖ పాత్ర

*కోదాడ టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త*



ప్రజా ఉద్యమాల్లో పాట ప్రముఖ పాత్ర పోషించిందని అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి పేర్కొన్నారు. బుధవారం స్థానిక లాల్ బంగ్లాలో అరుణో దయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర 6వ మహాసభల పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 19, 20 తేదీలలో మహబూబాబాద్‌లో మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనేక ప్రజా ఉద్యమాల్లో పీడిత ప్రజల పక్షాన తమ ఆటపాటలతో ప్రజలను చైతన్యపరచి ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించిందన్నారు. సమాజంలో జరుగుతున్న దోపిడి, పీడన, అణచి వేత, అసమానతలకు వ్యతిరేకంగా నిత్యం తమ కళలు, గళాలతో ఉద్య మిస్తున్నది అరుణోదయ కళా సంస్థ అని అన్నారు. అరుణోదయ రాష్ట్ర మహాసభలను కవులు, కళాకారులు, కళాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందర్‌రావు, మురళి, పోకల మైసయ్య, విజయ్, సురేష్, సైదులు, కాశీం, రామారావు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు

*నడిగూడెం, నవంబర్ 16 ప్రభాతవార్త*

స్థానిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, రైతు వేదికలు, రైతుబంధు వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. రైతుల దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పించినందున ఉపయోగించుకోవాలన్నారు. సహకార సంఘాల నుండి అందజేసే రుణాలను పొంది వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి,



ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కాసాని వెంకటేశ్వర్లు, సింగిల్‌విండో చైర్మన్ పుట్టా రమేష్, నాయకులు నర్సిరెడ్డి, గడ్డం మల్లేష్ యాదవ్, సురేష్, చంద్రయ్య, ఆంజనేయులు, బొల్లం శ్రీనివాస్, కోటిరెడ్డి, పుల్లయ్య, ఉపేందర్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

*మునగాల, నవంబర్ 16 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన వారికి ప్రభుత్వం రూ. 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, గాయపడిన వారికి రూ. 5 లక్షలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగి రోజులు గడుస్తున్నా నేటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్వీస్ రోడ్డులో లోపాలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా జాతీయ రహదారిపై సర్వీస్ రోడ్లను నిర్మించడానికి



ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిఎంఆర్ సంస్థ నుండి, కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి సర్వీస్ రోడ్లను పునరుద్ధరణ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య, వీరబోయిన వెంకన్న, బచ్చలకూర స్వరాజ్యం, బట్టు నాగయ్య, గోపయ్య, రామకృష్ణారెడ్డి, జానకిరెడ్డి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో అవగాహన సదస్సు

*కోదాడ రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త*



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం బిటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థినిలకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించడమే లక్ష్యమని కిట్స్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిట్స్ కళాశాల విద్యార్థినిలు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుని మంచి ఉద్యోగం సంపాదించుకుని తల్లి దండ్రులు గర్వపడేలా చేయాలన్నారు. అకడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థినిలకు ఇంజనీరింగ్ విద్యపై అవగాహన కల్పించడ ం కోసం విద్యా రంగంలో కలిగే ఉపయోగాలు, నేర్చుకోగలిగిన సామర్థ్యాలు, భవిష్యత్‌లో అంకితభావంతో చదువుకుని లక్ష్యాలను నెరవేర్చు కోవాలన్నారు. కళాశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు పట్టుదలతో చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ సిహెచ్. నాగార్జునరావు, ఎవో కృష్ణారావు, వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్‌రెడ్డి, ఎజాజ్, స్రవంతి, జనార్ధన్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి నియోజకవర్గ కన్వీనర్‌గా కనగాల నారాయణ

*కోదాడ టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త*

కోదాడ నియోజకవర్గ బిజెపి కన్వీనర్‌గా సీనియర్ నాయకులు కనగాల నారాయణను నియమిస్తూ రాష్ట్ర పార్టీ ఉత్తర్వులు చేశారు. పట్టణానికి చెందిన కనగాల నారాయణ గత 35 సంవత్సరాలుగా బిజెపి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. గతంలో ఆయన ఆర్‌ఎస్‌ఎస్, ఎబివిపి, యువమోర్చాలో క్రియాశీలకగా పనిచేస్తూ మండల పార్టీ అధ్యక్షుడిగా, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శిగా అనేక భాధ్యతలు నిర్వర్తించి పార్టీ అభివృద్ధికి ఆయన విశేషమైన కృషి చేశారు. ఈ సందర్భంగా కనగాల నారాయణ మాట్లాడుతూ తాను పార్టీ బలోపేతానికి చేసిన కృషికి గుర్తింపుగా రాష్ట్ర నాయకత్వం ఈ భాధ్యతలు అప్పగించినందుకు సంతోషంగా ఉందన్నారు. నాయకులందరినీ కలుపుకునిపోయి అందరి సహకారంతో బిజెపి బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనకు భాధ్యతలు అప్పగించినందుకు గాను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు, జిల్లా ఇంచార్జి శ్రీనివాసరెడ్డి, జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## వికలాంగుల బస్‌పాస్ క్యాంపు

*కోదాడ రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త*

ఈ నెల 18వ తేదీ నుండి 30వ తేదీ వరకు కోదాడ ఆర్టీసి డిపో పరిధిలోని పలు గ్రామాల్లో దివ్యాంగులకు బస్‌పాస్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీహర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18న గుడిబండ, 19న తమ్మర, లక్ష్మీపురం, 21 తొగర్రాయి, 22న కాపుగల్లు, 23న గణపవరం, 24న యర్రవరం, 25న కందిబండ, 26న కూచిపూడి, 28న రెడ్లకుంట, 29న నల్లబండగూడెం, 30న దూద్యాతండా, జానకినగర్ గ్రామాల్లో ఉదయం 8 గంటల నుండి మద్యాహ్నాం 12 గంటల వరకు శిబిరం నిర్వహించబడుతుందని, దివా ్యంగులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ. 3 వేలు పెన్షన్ పొందే దివ్యాంగులందరూ తమ సదరం సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు జీరాక్ ్సలతో పాటు ఒక ఫోటో తీసుకుని రావాలని ఆయన తెలిపారు.

## అయ్యప్ప దీక్షాదారుల ఇరుముడి

*నడిగూడెం, నవంబర్ 16 ప్రభాతవార్త*

మండలంలోని రామాపురం గ్రామంలో బుధవారం అయ్యప్ప దీక్షాదారుల ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండలం రోజుల పాటు ఎంతో నియమ నిష్టలతో ఉంటూ నిత్యం పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తిపారవశ్యాన్ని చాటుకున్నారు. ఇరుముడి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టి శబరిమలైకు ఊరేగింపుగా బయలుదేరారు. అయ్యప్ప దీక్షదారుల కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని స్వామి వారికి నిత్య కళ్యాణం మంగళవారం కన్ను ల పండువగా జరిగింది. ఈ సంద ర్భంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. అనంతరం స్వామివారి నిత్య కళ్యాణాన్ని అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. కళా ్యణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాం తాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెనూ ్నరు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, ఈవో సిరికొండ నవీన్, అర్చకులు కృష్ణమాచార్యులు, పద్మనాభాచారు ్యలు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

శాలిగౌరారం, నవంబర్ 16 ప్రభాతవార్త



సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండలం కేంద్రంలో రూ. 25 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయంలో 50 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతి పేదవాడికి స్థలం ఉన్నా ఇల్లు నిర్మించుకునేందుకు రూ. 3 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంట లక్ష్మమ్మ రాములు, జడ్పీటీసి ఎర్ర రణీలా, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ గుండా శ్రీనివాస్, వైస్ ఎంపిపి కందుల అనిత, మండల పార్టీ అధ్యక్షుడు ఐతగోని వెంకన్న, వెంకటరెడ్డి, గంట శంకర్, కల్లూరి నాగరాజు, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

కేతేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త



మండల పరిధిలోని చీకటిగూడెం గ్రామానికి చెందిన కోట జానయ్య అనారోగ్యంతో భాదపడుతుండడంతో ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద మంజూరైన రూ. 32 వేల చెక్కును బుధవారం సర్పంచ్ కోట వెంకటేశ్వరరావు లబ్దిదారుడికి అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నాగేశ్వరరావు, వార్డు సభ్యులు నర్సయ్య, ఆంజనేయస్వామి గుడి కమిటీ చైర్మన్ కోట సంపతరావు, రామకృష్ణ, రామారావు, బొజ్జ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నల్లగొండ టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త

55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్బంగా బుధవారం విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించామని ఎన్‌జి కళాశాల గ్రంధపాలకులు దుర్గా ప్రసాద్ తెలిపారు. పోటీ పరీక్షలు, సామాజిక మాధ్యమాలపై ప్రత్యేకంగా అవగాహన సదస్సును కళాశాల అధ్యాపకులు నవీన్, ప్రవీణ్‌రెడ్డి విద్యార్థులనుద్దేశించి గ్రంధాలయం ద్వారా పోటీ పరీక్షల్లో ఎలా విజయం సాధించవచ్చు, ఏ సమాచారం ఎంత మేరకు తీసుకోవాలో, టెక్నాలజిని ఎంత మేరకు వాడుకోవాలో, విద్యార్థులు విద్య ఉద్యోగ అవకాశాల కోసం, వ్యక్తిత్వ వికాసాభివృద్ధి, జీవిత చరిత్రలు, పరీక్షల సమాచారం కోసం వినియోగించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్‌గౌడ్, యాదగిరిరెడ్డి, మణెమ్మ, గ్రంధాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాశ్వత మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి

కేతేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఇనుపాముల, నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని చీమలగడ్డ వద్ద తీవ్ర సమస్యాత్మకంగా ఉన్న అండర్ పాసింగ్ రహదారులకు తక్షణమే శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని కోరుతై బుధవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కొర్లపహాడ్ టోల్‌ప్లాజా ప్రతినిధితో మాట్లాడి మెమొరాండం అందజేశారు. ఈ సందర్బంగా వేముల వీరేశం మాట్లాడుతూ సంబంధిత ప్రాంతాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు, ప్రమాదాలకు గురై గాయాలపాలవుతున్నారన్నారు. ప్రతి రోజు వందలాది మంది వాహనదారులు ఈ ప్రాంతాల గుండా ప్రయాణిస్తున్నా జిఎంఆర్, నైషనల్ హైవే అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే మరమ్మత్తులు చేపట్టి ప్రజలను కాపాడాలని లేని పక్షంలో తీవ్ర ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సి ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్దంగా ఓటర్ నమోదు కార్యక్రమం అమలు

నల్లగొండ టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త



ప్రణాళికాబద్దంగా ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ జిల్లా కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ నమోదు కార్యక్రమం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తాజా మార్పులతో యువత జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారంతా ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఓటర్ జాబితా ప్రతి మూడు నెలలకొకసారి అప్‌డేట్ అవుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు తమ వంతుగా స్వీయ భాద్యతతో 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువత ఓటర్‌గా నమోదు చేయడంలో కృషి చేయాలని కోరారు. ఎన్నికలు పకడ్బందీగడా నిర్వహించాలనే లక్ష్యంతో పాటు ఓటు హక్కు వినియోగంలో అవకతవకలు అరికట్టడంపై ఎన్నికల కమీషన్ దృష్టిసారించిందన్నారు. ఎన్‌విఎస్‌వి పోర్టల్ ద్వారా ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా కూడా ఓటు నమోదు చేసు కోవచ్చని తెలిపారు. ఫారం 6-బి ద్వారా వంద శాతం ఓటర్ల ఆధార్‌ను అనుసంధానం చేసుకోవడంతో పాటు అర్హులైన నూతన యువత ఓటర్‌గా నమోదు చేసుకోవడానికి ఓటర్ల జాబితాలో చనిపోయిన, పెళ్లి అయి వెళ్లిపోయిన, డూప్లికేట్ కార్డుతో ఓటర్ల తొలగింపులో ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలు, తొలగింపుల అనంతరం నవంబర్ 9 నుండి డిసెంబర్ 8 వరకు ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఓటర్ నమోదు ఉంటుందని అభ్యంతరాలను స్వీకరిస్తామని తెలిపారు. డిసెంబర్ 26 నాటికి అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 5న తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 26, 27, డిసెంబర్ 3, 4 తేదీలలో పోలింగ్ బూత్‌లలో ప్రత్యేక క్యాంపె యిన్ నిర్వహిస్తామన్నారు. బూత్ స్థాయిలో బూత్ ఏజెంట్‌లను నియమించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ కృష్ణ మూర్తి, ఎన్నికల డిటి విజయ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

నల్లగొండ టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పాటుపడుతుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం విటి కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 266 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథక చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుకోని పరిస్థితుల్లో అనారోగ్యం పాలై ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద వర్గాల వారికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో ఉదారంగా ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. సమాజంలోని సబ్బండ వర్గాల సంక్షేమానికి పలు పథకాలను ప్రవేశ పెట్టి సమర్ధవంతంగా అమలు చేస్తున్న సిఎం కెసిఆర్‌కు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జయ చంద్రారెడ్డి, తిప్పర్తి, కనగల్, నల్లగొండ మండలాల తహసీల్దార్లు, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కనగల్ ఎంపిపి కరీంపాషా, సుమన్, చిట్ల వెంకటేశం, అభిమన్యు శ్రీనివాస్, వంగాల సహదేవరెడ్డి, దేప వెంకట్‌రెడ్డి, పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, అయితగోని యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మండల టిఆర్ఎస్ నాయకులు

మర్రిగూడ, నవంబర్ 16 ప్రభాతవార్త

మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన సందర్బంగా, మండలంలోని ఖుదాభక్షుపల్లి గ్రామం నుండి భారీ మెజార్టీ సాధించడం పట్ల షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, జడ్పీటీసి పాశం సురేందర్‌రెడ్డిలకు మండల టిఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం మండల నాయకులు తిరుమల శ్రీవారిని దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మాదగోని శేఖర్‌గౌడ్, గ్రామ సర్పంచ్ ఆంబోతు సుధాకర్‌నాయక్, ఉపసర్పంచ్ మైలారపు పార్వతమ్మ గిరీష్, వార్డు సభ్యులు గండు యాదయ్య అనిత, నాంపల్లి రాజు, ఆంబోతు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## 18న వికలాంగుల బస్‌పాస్ మేళా

చండూరు రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త

ఈ నెల 18న పట్టణంలోని బస్టాండ్ వద్ద నల్లగొండ ఆర్టీసి డిపో వారి ఆధ్వర్యంలో వికలాంగుల బస్‌పాస్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కంట్రోలర్ ఎరుకల వెంకటేశంగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ. 3 వేలు పెన్షన్ పొందే దివ్యాంగులందరూ తమ సదరం సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు జీరాక్స్‌లతో పాటు ఒక ఫోటో, రూ. 50 తీసుకుని బస్టాండ్ వద్ద గల కంట్రోలర్ పాయింట్ వద్దకు రావాలని ఆయన తెలిపారు.

## బొడ్రాయి పున:ప్రతిష్టాపన

మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 16, ప్రభాతవార్త:

జిల్లాలో వేదపండితుల సూచన మేరకు బొడ్రాయి పున:ప్రతిష్టాన జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఫిబ్రవరి 5, 2023 సంవత్సరంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఉదయం 9:27 ని॥లకు మేషలగ్న సుముహూర్తమున వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య యంత్ర విగ్రహ దేవతా బొడ్రాయి పున: ప్రతిష్టాపన జరుగుతుందన్నారు. కావున పట్టణ ప్రజలందరూ ఈ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పిఆర్‌టియు

గార్ల, నవంబర్16 ప్రభాతవార్త:

నిరంతరం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ద్వారా పరిష్కారం దిశగా పనిచేయడమే పిఆర్‌టియు ఏకైక లక్ష్యమని పిఆర్‌టియు జిల్లా అద్యక్షులు సంక బద్రినారాయణ అన్నారు. సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నతపాఠశాల, బాలికల ఉన్నతపాఠశాల, పుల్లూరు, మద్దివంచ, తదితర పాఠశాలలను సందరి ్శంచి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈసందర్బంగా బాలుర ఉన్నత పాఠశాలలో సంఘం నాయకులతో ఆయన మాట్లాడుతు రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్‌తో మరాద్యపూర్వకంగా కలిసి ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు విషయమై మాట్లాడి త్వరలోనే బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రీయ జరిగే విధంగా షెడ్యూల్ విడుదలకు కృషిచేస్తామన్నారు.సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన విజయవంతం చేసి సంఘం మరింత బలోపేతానికి ప్రతి ఒక్కరు విధిగా కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం మండల ప్రధానకార్యదర్శి చింతనిప్పు రమేష్, జిల్లా, మండల బాధ్యులు నాగేశ్వరరావు, సురేందర్‌రెడ్డి, రాంప్రసాద్, సక్రాం, పద్మావతి, హరి, రాంబాబు, రమేష్, తదితరులున్నారు.

## జర్నలిస్టులు సమాజానికి దిక్సూచి

### డాక్టర్ పరికి పండ్ల అశోక్

ప్రభాతవార్త ప్రతినిది మహబూబాబాద్

సమాజంలోని రుగ్మతలను ఎత్తిచూపి , పరిష్కార మార్గాలను సూచించే జర్నలిస్టులు సామాజిక వైద్యులని జర్నలిస్టులు అరోగ్యంగా ఉంటేనే సమాజం అరోగ్యంగా ఉన్నట్లని ,సమాజానికి దిక్సూచిగా పనిచేసే ప్రతి జర్నలిస్టు అభినంద నీయుడని హోమియో పతిక్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ,జాతీయఅవార్డు గ్రహిత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. బుదవారంవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో జాతీయ పత్రికాదినోత్సవం సందర్బంగా జర్నలిస్టులకు అత్మీయ సన్మానం చేశారు . సందర్బంగా కాలానుగుణంగా వచ్చే వ్యాదులలో డెంగ్యూ,తదితర వైరల్ జ్వరాలు రాకుండా ఉండేందుకు ముందస్తుగా ఉచిత హోమియోపతి జర్మనీ మందులను జర్నలిస్టులకుఅందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్‌తో పాటు జర్నలిస్టు సంఘాలనాయకులు మద్దినేని గుట్టయ్య,చిత్తునూరి శ్రీను,శ్రీహరి చందూ తోపాటు ప్రింట్అండ్ ఎలాక్ట్రానిక్‌మీడియాప్రతినిదుల పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యంపై పర్యవేక్షణ అవసరం

**భువనగిరి, నవంబర్ 16 (ప్రభాతవార్త) :** గురుకుల, హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యంపై పర్యవేక్షణ అవసరమని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని రెసిడెన్షియల్ ఆశ్రమ పాఠశాలలు, కస్తూర్బా విద్యాలయాలు, మైనార్టీ వెల్ఫేర్ విద్యా హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై ప్రిన్సిపాల్ (), వార్డెన్స్, నర్సింగ్ స్టాఫ్‌కు ఒకరోజు శిక్షణ శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి




కె.మల్లికార్జున్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలల్లో, హాస్టల్స్ లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ హాస్టల్ అర్డెన్‌ల పై ఎంతగానో ఉందని అంతేకాకుండా విద్యార్థులకు సమతూల్య ఆహారాన్ని పరిశుభ్రమైన పద్ధతిలో అందించాలన్నారు. ముఖ్యంగా కౌమార దశలో విద్యార్థులకు రక్తహీనత లేకుండా చూడాలన్నారు. ఏ రోజు ఆహారం ఆరోజే వంటి వేడి పదార్థాలను వడ్డించాలన్నారు. నిలువ ఉన్న ఆహారాన్ని శాస్త్రీయ పద్ధతిలో పారవేయాలన్నారు. హాస్టల్స్ పరిసరాల పరిశుభ్రత పాటించేలా వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించే బాధ్యత స్టాఫ్ నర్స్ పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమునైజేషన్ అధికారి పరిపూర్ణాచారి, డాక్టర్ వివేకానంద, డెమో మధుసూదన్‌రెడ్డి, డిపిహెచ్ఎన్ఓ వరసునంద, హెచ్‌సిలు సత్యనారాయణ, సాయిరెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసిలో చేరిన ఆటో డ్రైవర్లు

**భువనగిరి టౌన్, (ప్రభాతవార్త) :** కొత్తబస్టాండ్‌లోని ఆటో స్టాండ్ డ్రైవర్లు 50 మంది బుధవారం ఏఐటియుసిలో చేరారు. ఈ సందర్భంగా ఏఐటియుసి కండువాలు కప్పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త బస్టాండ్‌తో పాటు జిల్లా కేంద్రంలో ఆటోలు నిలుపుటకు వెంటనే ప్రభుత్వం స్థలం కేటాయించాలని, అసంఘటిత రంగా కార్మికులైన ఆటో కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. పాలక ప్రభుత్వాల విధానాల వల్ల కార్మికుల బతుకులు దయనీయ స్థితిలో కొనసాగుతున్నారన్నారు. ఈ నెల 27,28,29 తేదిల్లో యాదగిరిగుట్టలో ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్, సామల బాస్కర్, గోపె శ్రీను, మర్రి శివ, రమేష్, వలి, స్వామి, కృష్ణ, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.



**నూతన కమిటీ...**

ఏఐటియుసి ఆటో యూనియన్ అధ్యక్షులుగా ఎడ్ల నరేందర్, ఉపాధ్యక్షులుగా ఎండి.మాజిద్, బండారి సుమన్, ప్రధాన కార్యదర్శిగా పులిపాక బాలు, సహాయ కార్యదర్శిగా ఎర్రోల్ల వెంకటేశ్, మిర్యాల స్వామి, కోశాధికారిగా నవీన్‌తో పాటు ఆరుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## అజ్రత్ సయ్యద్ రూహిషా బియాబాని గంధం ఊరేగింపు



**భువనగిరి, నవంబర్ 16 (ప్రభాతవార్త) :** పట్టణంలోని అజ్రత్ సయ్యద్ రూహిషా బియాబాని గంధం ఊరేగింపు అత్యంత భక్తి శ్రద్ధలతో పకీర్ల విన్యాసాల మధ్య ఖాజీమహల్లా నుండి సమ్మద్ చౌరస్తా జిలీల్‌పురా మీదుగా ఈద్గా చేరుకుంది. ఈ సందర్భంగా మూతావలి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం లాగానే ఈసారి కూడా అత్యంత వైభవంగా గంధం ఊరేగింపు నిర్వహించడం జరిగిందని ఇందులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం దర్గాపై పూల చెద్దర్‌ను సమర్పించి ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో మూతావలి షా, మహ్మద్ అంజద్ బియాబాని, షా మహ్మద్ అబ్దుస్ సమి బియాబాని, షా మహ్మద్ అబ్దల్ బియాబాని, జిల్లా వక్ఫ్‌బోర్డ్ మెంబర్ ఎండి.ఇంతియాజ్ ఫజలే అలి, రషీద్, ఇబ్రహీం, ఎండి.ఇస్తియాక్ తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ అభిమానులు కొవ్వొత్తుల ప్రదర్శన



**భువనగిరి టౌన్, నవంబర్ 16 (ప్రభాతవార్త) :** హీరో కృష్ణా, మహేష్ బాబు అభిమాన సంఘం మాసుకుంట ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. నటశేఖర కృష్ణా మరణం పట్ల వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజనేయులు, బాలరాజు, నర్సింహ, మధు, సంతోష్, అయోధ్య, అశోక్, కార్తీక్, మత్తు, వెంకటేశ్, ఉపేందర్, గణేష్, శ్రీశైలం పాల్గొన్నారు.

## నర్సింహచారిని పరామర్శించిన బిక్షపతి



**భువనగిరి, నవంబర్ 16 (ప్రభాతవార్త) :** విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ మాజీ పచ్చలకట్ట సోమేశ్వరాలయ కమిటి చైర్మన్ దేవరకొండ నర్సింహచారి తల్లి దేవరకొండ యశోధ ఇటీవల మృతిచెందగా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు ఎర్రోజు బిక్షపతి విచ్చేసి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంగారెక్క స్వామి, విశ్వకర్మ నాయకులు పాల్గొన్నారు.

## పలు వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ చైర్మన్

**భువనగిరి, నవంబర్ 16 (ప్రభాతవార్త) :** భువనగిరి మున్సిపాలిటి కేంద్రంలోని పలు వార్డులో మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు బుధవారం పర్యటించి శ్యానిటేషన్ పనులు, సిసి రోడ్డు క్యూరింగ్ పనులను పరిశీలించారు. పట్టణంలోని 8వ వార్డులో ప్రాథమిక పాఠశాల వెనుక భాగంలో వార్డు నుండి వచ్చే మురికి నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతూ విద్యార్థులకు ఇబ్బందిగా మారడంతో అట్టి స్కూల్‌ను పరిశించి పైప్‌లైన్ ద్వారా మురికి నీరు వెళ్లే విధంగా ఏర్పాట్లు చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి, నాయకులు సుదర్శన్, సతీష్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా చైతన్య సమితి జిల్లా కన్వీనర్‌గా గాదె శేఖర్

**భువనగిరి, నవంబర్ 16 (ప్రభాతవార్త) :** ప్రజా చైతన్య సమితి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమంలో భాగంగా బుధవారం భువనగిరి నియోజకవర్గ కన్వీనర్‌గా గాదె శేఖర్, కోకన్వీనర్‌గా నరేష్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బద్దం భూపాల్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు నల్లమాస కుమార్, గౌరవ కోశాధికారి పులగం జంగారెడ్డి పాల్గొనారు.

## మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**భువనగిరి టౌన్, నవంబర్ 16 (ప్రభాతవార్త) :**




రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దాసరి పాండు అన్నారు. బుధవారం భువనగిరిలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్‌హాల్‌లో మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల 3వ జిల్లా మహాసభ ఊదరి రామచందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడంలో వివక్షత చూపుతున్నాయని ఏళ్ల తరబడిగా పనిచేస్తూ మున్సిపల్ పట్టణాలను శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న కార్మికుల సమస్యలను పరిష్కరించి, కనీస వేతనాలు చెల్లించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. పోరాటాలు చేసి సాధించుకున్న 11వ పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎండి.పాషా, జిల్లా కమిటి సభ్యులు గణపతిరెడ్డి, నాయకులు బాలయ్య, శంకరయ్య, ఆడపు వెంకటేశం, కుమారు, రవి, నరేష్, జంగయ్య, వరమ్మ, శ్యామల, కోట ప్రవీణ, నాగమ్మ, స్వామి, అండాలు, సునీత, లక్ష్మి పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణి

**భువనగిరి టౌన్, నవంబర్ 16 (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు భువనగిరి పట్టణంలోని 48 మంది లబ్దిదారులకు మంజూరు కాగా బుధవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు,




వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, తహశీల్దార్ వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డిల చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పేదల కోసం సిఎం కేసిఆర్ అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని అర్హులందరు ప్రభుత్వ పథకాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, వార్డు సభ్యులు ఏవి.కిరణ్‌కుమార్, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ ప్రారంభం



**భువనగిరి, నవంబర్ 16 (ప్రభాతవార్త) :** నందనంలోని వడపర్తి గ్రామంలో ఎమ్మెల్సీ నిధులు రూ.10 లక్షలతో కమిటీ హాల్‌ను బుధవారం ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, జెడ్పిచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలోకి తీసుకువెళ్లాలన్నారు. అలాగే రానున్న రోజుల్లో ఎమ్మెల్సీ నిధుల నుండి రూ.25 లక్షలతో గ్రామంలో ఆస్పత్రి ఏర్పాటుకు కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎంపిడిఓ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో మండల పూజ మహోత్సవం

**భువనగిరి, నవంబర్ 16 (ప్రభాతవార్త) :** భువనగిరి పట్టణ శివారులో ఉన్న శబరినగర్ శ్రీహరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆలయ నిత్య అర్చకులు నరేంద్ర శర్మ ఆధ్వర్యంలో 17వ మండల పూజ మహోత్సవాన్ని బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి హోమం, ధ్వజారోహణ, అగ్నిగుండం, గోపూ, శ్రీకృష్ణుని, పూజ, అష్టాదశ కలశపూజ, మూలవిరాట్ అయ్యప స్వామికి తేనె, నెయ్యి, విభూది, గంధం, పాలు, పెరుగు, చక్కెర, పండ్లతో నవాభిషేకాలు నిర్వహించారు. అలాగే రుద్ర సహిత విజయ చాముండేశ్వరి హోమం, బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ శరన్‌శర్మ చండీ ఉపాసకులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బెలిదె వెంకటేశ్, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, సెక్రెటరి దిండి సత్యం, ట్రెజరర్ శ్యాంఘటాని మాజీ చైర్మన్లు మంచాల ప్రభాకర్, అయిత రాములు, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, చామ రవి, మంచకొండ నవీన్, చింత రవీంద్ర, రావుల శ్రీధర్, ఉపేష్‌చారి, చీకటిమల్ల రాములు, ఎంకోజి, పొద్దుటూరి మహేష్, పొద్దుటూరి నాగేందర్, దాతలు, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అభివృద్ధి పరుగులు పెడుతుంది

## ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట, నవంబరు16 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతుందని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్పష్టం చేశారు. మండలంలోని పల్లివాడ, దుబ్బాక గ్రామంలో బుధవారం ఆయన పలు అభివృద్ధి పనులను ప్రారంభించి మాట్లాడారు. బి.జె.పి కులాల మధ్య కుంపట్లు, మతాల నడుమ చిచ్చులు పెడుతుందని, నల్లధనం తీసుకువచ్చి 15లక్షల రూపాయల చొప్పున పేదలకు అందిస్తానన్న మోడీ ఇప్పటి వరకూ ఎందకివ్వడం లేదని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడాలేనివిధంగా మన తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు పెద్దఎత్తున జరుగుతున్నాయని, కేంద్రంలో ఢిల్లీ గద్దపైనా కూడా గులాభీజెండా ఎగువేసే విధంగా కార్యకర్తలు పనిచేయాలని చిరుమర్తి పిలుపునిచ్చారు. దళితబంధు పథకం దేశంఓల ఎక్కడా లేదని, బి.జె.పి నాయకులకు కే.సీ.ఆర్‌ను విమర్శించే హక్కు లేదని, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం టీఆరెస్సేనని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలు సంతోషంగా ఉన్నారని, పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు



ఆశీర్వదించి తప్పకుండా అండగా ఉండాలని, మిషన్‌కాకతీయ ద్వారా భూగర్బజలాలు గణనీయంగా పెరిగాయని, 24ంటల కరెంటు సరఫరా, రైతుబంధు, ఉపాధి అవకాశాల కల్పనతో ప్రభుత్వానికి ప్రజల్లో ఆదరణ రోజురోజుకూ పురుగుతు ందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన సాదుల ఎల్లప్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి కన్నెబోయిన జ్యోతిబలరాం, సింగిల్‌విండో ఛైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్‌ఛైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, టీఆరెస్ మండల అద్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, కార్యదర్శి పోషబోయిన మల్లేషం, సర్పంచులు కడమంచి సంధ్య, నీల జయమ్మ, గుత్త నర్సిరెడ్డి, ఉప్పు ప్రకాష్, కోళ్ళ స్వామి, అప్పం లక్ష్మీనర్సు, మెట్టు మహేంధర్‌రెడ్డి, ఎం.పి.టీ.సిలు గదె పారిజాత, దోమల సతీష్, ఎం.డి ఆమేర్, నాయకులు పున్న జగన్మోహన్, బొక్కా మాధవరెడ్డి, బత్తుల శంకరయ్య, బద్దుల రమేష్. బత్తుల వెంకటేష్, పున్న వెంకటేష్, రామ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యను పరిష్కరించండి

భువనగిరి, నవంబర్ 16 ప్రభాతవార్త :

వడాయిగూడెం గ్రామంలో సర్వే నెంబర్ 518 భూ సమస్యను పరిష్కరించాలని గ్రామ రైతులు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి నివాస కార్యాలయంలో వడాయిగూడెం రైతులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతకొన్ని రోజులుగా పెండింగ్‌లో ఉన్న భూమిని పట్టాదారు పాసుపుస్తకాలు పొంది గత 60 సంవత్సరాల నుండి సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నామని అన్నారు. మా భూమిని కొద్దిరోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ భూదాన యజ్ఞ బోర్డు వారు నకిలీ పత్రాలు సృష్టించి పట్టా భూమిని భూదాన భూమిగా పేర్కొన్నారన్నారు. కాగా ఎమ్మెల్యే సమస్యను పరిష్కరించజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు బల్గూరి మదుసూదన్‌రెడ్డి, జక్క రాఘవేందర్‌రెడ్డి,



టిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి ఓంప్రకాష్ గౌడ్, మాజి సర్పంచ్‌లు నీల పోశెట్టి గౌడ్, కోట పెద్దస్వామి, చుక్కల శంకరయ్య, పబ్బాల ఉప్పలయ్య, చుక్కల దుర్గయ్య, శెట్టి శ్రీకాంత్, పబ్బాల రమేష్, కోట పోచయ్య, మాధవి, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ తెలంగాణ

మోత్కూర్, నవంబర్ 16 ప్రభాతవార్త :

దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కార్యక్రమాలకు, సంక్షేమ పథకాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. బుధవారం మోత్కూర్ ఎంపిడిఓ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెం.1గా అభివృద్ధి చెందిందని సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్టి దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. ఈ పథకాలని న్నంటికి బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమర్తి కెసిఆర్‌తోనే సాద్యమైందని తెలిపారు. పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి పథకం కింద రూ.లక్ష 116 ఇస్తూ వారికి అండగా నిలబడిందని తెలిపారు. అనంతరం మోత్కూర్ మున్సిపాలిటి



పరిధిలోని 7,8 వార్డుల్లో రూ.54 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ ఎంపిడిఓ మనోహర్‌రెడ్డి, స్థానిక ఎంఆర్ఓ మహ్మద్ షేక్, మోత్కూర్ మునిస్పల్ ఛైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ, ఎంపిపి రచ్చ కల్పన, జెడ్పిటిసి గోరిపల్లి శారధ సంతోష్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ సి.శ్రీకాంత్, వైస్ ఛైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, పిబ్లిక్ హెల్త్ ఈఈ, పబ్లిక్ హెల్త్ డిఈ, ఏఈ, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పన్నెబోయిన రమేష్, మార్కెట్ కమిటి ఛైర్మన్ కొనతం యాకూబ్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు గజ్జి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పత్రికా దినోత్సవ వేడుకలు

భువనగిరి టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త :

భువనగిరి పట్టణంలోని రహదారి బంగ్లాలో బుధవారం టియుడబ్ల్యూజెఐజెయు ఆద్వర్యంలో పత్రికా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బారీ కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎంబ నర్సింహ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా విలేకర్లు కీలకంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు కర్ణాకర్, భువనగిరి మల్లేశ్, పాశం నవీన్,



నర్సింవాచారి, సుజాయుద్దీన్, ఇబ్రహీం, చెన్నయ్య, రాజు, బుగ్గ శ్రీను, గడ సందుల నాగరాజు, కనక బాలకృష్ణ, జగదీష్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో రాణించిన గిరిజన గురుకుల విద్యార్థులు



పెద్దవూర, నవంబర్ 16 ప్రభాతవార్త:

అదిలాబాద్ జిల్లా ఉటూ న్నర్‌లోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల ప్రాంగణంలో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడలు మరియు స్పోర్ట్స్ మీట్ 12వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహించడం జరిగింది. గిరిజన సొసైటీకి సంబందించి జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పెద్దవూర గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలకు సంబందించిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చడం జరిగింది. ఈ క్రింది విధంగా విద్యార్థులు వివిధ క్రీడలలో విజయం సాధించడం జరిగింది. కబడ్డీ రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి అండర్ -17, టెన్నికాయిట్ రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి రాహుల్ 10వ తరగతి విద్యార్ధి అండర్ -17, షాట్‌పుట్ రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి ఎన్ మునిలాల్ ఇంటర్ సెకండ్ ఇయర్ అండర్ 19, పలు పోటీలల్లో విద్యార్థులు రాణించారు. ఇట్టి రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మికాంత్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం అభినందించారు.

## కొండాపురం శంకర్‌కి ఘన నివాళులు



మునుగోడు రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త:

టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మునుగోడు మండల కొరటికల్ గ్రామానికి చెందిన కొండాపురం శంకర్ అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి శంకర్ ఇద్దరు ఆడపిల్లలకు రూ.1లక్ష ఆర్ధిక సహాయం పంపించడం జరిగింది. అలాగే అంతిమ సంస్కారాలకు రూ.10వేలు పంపిచడం జరిగింది. అనంతరం పార్టీ నాయకులు శంకర్ పార్ధీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు బండ పురుషోత్తంరెడ్డి, ఉపాధ్యాక్షులు మందుల సత్యం, టీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యదర్శి అయితగోని లాల్ బహదూర్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిళ్ల వెంకట్‌రెడ్డి, సర్పంచ్ వల్లూరి పద్మలింగయ్య, ఎంపిటిసి మిరియాల లక్ష్మమ్మబీరప్ప, గ్రామశాఖ అధ్యక్షుడు అయితగోని శేఖర్‌గౌడ్ ఉపసర్పంచ్ ఎల్లంకి యాదగిరి, వార్డు మెంబర్లు శిర్గమల్ల కిషోర్, బొడ్డుపల్లి పార్వతమ్మవెంకన్న, అరెకంటి జయమ్మ నరసింహ, వల్లూరి శ్రీజ, శ్రీను, పార్టీ నాయకులు బొల్ల ప్రవీణ్, బొడ్డుపల్లి సందీప్, మాదిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పల్లపు రవి, చిలకరాజు, కాశి, మందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వెలికితీయడంలో పత్రిక విలేకర్ల కృషి ఎనలేనిది

నాగార్జునసాగర్, నవంబర్ 16 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను వెలికితీయడంలో పత్రిక విలేకరుల కృషి ఎనలేనిదని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాగార్జునసాగర్ పట్టణ అధ్యక్షులు రమావత్ మోహన్‌నాయక్ అన్నారు. బుధవారం జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా నందికొండ విలేకరులను ఘనంగా సన్మానించడం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండేది ప్రతికా రంగం అన్నారు. ప్రజా సమస్యలను వెలికితీయడంలో పాత్రికేయుల ప్రాముఖ్యత ఎంతైనా ఉన్నదని సమాజంలో జరిగే అన్యాయాలను వెలికితీసి సమాజ శ్రేయస్సుకు పాటు పడుతుందన్నారు.

# కార్మికుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

కోదాడ రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త

కార్మికుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హమాలీ కార్మికులు టిఆర్ఎస్‌కెవిలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల హయాంలో కార్మికుల జీవన పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నా మన్నారు. కార్మికులకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వృత్తిపరంగా తోడ్పాటును అందిస్తున్నామన్నారు. కార్మికులకు



భీమా అందిస్తూ కార్మికుల కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. టిఆర్ఎస్‌కవి యూనియన్ రాష్ట్రంలో అతిపెద్ద కార్మిక సంఘమన్నారు. టిఆర్ఎస్‌కెవి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలను పరిష్క రిస్తామన్నారు. ముదిరెడ్డి నాగిరెడ్డి, ఉల్లెందుల రమణ, పందిపోటు శ్రీకాంత్, గూడెపు వీరబాబు, నాగయ్య, బాబు, తొగరు మధు, శివ, సత్యం, గంగ వరపు నర్సింహరావు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్‌కెవి జిల్లా నాయకులు పచ్చిపాల ఉపేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, పట్టణ కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్యభోధనలో భోదనోపకరణాలు వినియోగించాలి

అనంతగిరి, నవంబర్ 16 ప్రభాతవార్త

ఉపాధ్యాయులు తరగతి గదుల్లో పాఠ్యాంశాలు విద్యార్థులకు ఆసక్తికరంగా భోదించాలని మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. తొలిమెట్టు కార్యాచరణను ఉపాధ్యాయులు పకడ్బందీగా కొనసాగించాలన్నారు. విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించే విధంగా కృషి చేయాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు పీరియడ్ ప్రణాళికతో భోదనోపకరణాలు వినియోగిస్తూ భోదించాలన్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలన్నారు. సమావేశంలో రిసోర్స్ పర్సన్‌లు ఇచ్చిన శిక్షణను తరగతి గదుల్లో అమలు చేయాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు తయారు చేసిన భోదనోపకరణాలు పరిశీలించారు. మొగలాయికోట ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు మాధవి భోదించిన మాదిరి పాఠ్య భోదన ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్య క్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ సుజాత, ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ తల్లాడ శ్రీనివాసరావు, రిసోర్స్ పర్సన్‌లు హమీద్, రమేష్, శ్రీనివాసరావు, రంగారావు, సిఆర్‌పిలు హైమావతి, వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని నిరసన

నడిగూడెం, నవంబర్ 16 ప్రభాతవార్త

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కెజిబివి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక కెజిబివి ముందు బుధవారం ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి మౌలానా మాట్లాడుతూ కెజిబివిల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల, సిబ్బంది సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. మహిళా ఉపాధ్యాయులకు 27 రోజులు సాధాణ సెలవులు మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ నెల 26న కలెక్టరేట్ ముందు, డిసెంబర్ 3న డైరెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ మండల అధ్యక్షుడు రామినేని సతీష్, ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య పాల్గొన్నారు.




## భోదనా వ్యూహాల అమలుతోనే ఆశించిన ఫలితాలు

నడిగూడెం, నవంబర్ 16 ప్రభాతవార్త



స్థానిక ఎమ్మార్సీ భవనంలో బుధవారం కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. మండల నోడల్ అధికారి శరత్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా సెక్టోరియల్ అధికారి డి. జనార్ధన్ పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుడు తరగతి గదికి వెళ్లే ముందు భోదనా వ్యూహాలను అమలు చేసినట్లయితే ఆశించిన అభ్యసన ఫలితాలు సాధించవచ్చన్నారు. వీలైనన్ని భోదనా పరికరాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలన్నారు. కనీస సామరా ్థ్యలను విద్యార్థుల్లో పెంచినప్పుడే ప్రగతి మెరుగు పడుతుందన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ద వహించాలన్నారు. సమావేశంలో ఉపాధ్యాయులచే ప్రదర్శన చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, రిసోర్స్ పర్సన్స్ రామానాయక్, నర్సింహరావు, వెంకన్న, సతీష్, నాగేశ్వరరావు, మల్లయ్య, వెంకటరెడ్డి, గోపయ్య, భద్రారెడ్డి, శ్రీనివాసరావు, కవిత, శ్రీలత, శ్రీదేవి, నాగమణి, రామారావు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

పాలకవీడు, నవంబర్ 16 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండల కేంద్రంలో ఈ నెల 20, 21 తేదీలలో యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మహాసభల వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సాంబయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ నిరంతరం పోరాడుతుందన్నారు. ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతుల షెడ్యూలును ప్రకటించాలని కోరారు. జిల్లా సభలకు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నందున ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు రెడ్డిపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కట్టెల వీరయ్య, కోశాధికారి వరప్రసాద్, కార్యదర్శి బుడిగం నవీన్‌కుమార్, కుకడపు సైదులు, దివ్వెల ఉపేందర్, పూనాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ రికార్డులను సీజ్ చేసిన డిఎల్‌పీవో

నడిగూడెం, నవంబర్ 16 ప్రభాతవార్త



మండలంలోని కాగిత రామచంద్రాపురం గ్రామపంచాయితీలో వివిధ పథకాల కింద మంజూరైన నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపిస్తూ గ్రామానికి చెందిన చక్రాల లింగయ్య లోకాయుక్తకు ఫిర్యాధు చేశారు. లోకాయుక్త ఆదేశాల మేరకు కోదాడ డిఎల్‌పీవో పి. శ్రీరాములు బుధవారం గ్రామపంచాయితీ కార్యాలయంలో అధికారులు, పాలకవర్గం సమక్షంలో విచారణ చేపట్టారు. ఫిర్యాధుదారుడు లింగయ్యతో పాటు వార్డు సభ్యులను కూడా విచారించారు. రికార్డులను పరిశీలించి సీజ్ చేశారు. ఏ ఏ పథకం కింద ఎన్ని నిధులు మంజూరయ్యాయో, ఎన్ని ఖర్చు చేశారో తెలుసుకున్నారు. గ్రామంలో చేపట్టిన పనులను కూడా ఆయన పరిశీలించారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం. వెంకటరెడ్డి, ఎంపీవో లింగారెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ను కలిసిన ఉమ్మడి జిల్లా మాజీ సైనికులు

కోదాడ రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త



కోదాడ పట్టణంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇండియన్ వెటర్నరీ ఆర్గనైజేషన్ కమిటీ నుండ ఎన్నికైన ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ సైనికులు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను పట్టణంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ తమ విలువైన 20 సంవత్సరాల జీవిత కాలాన్ని దేశ సేవకు అందించిన మాజీ సైనికులను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్‌లో మాజీ సైనికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని వారికి అండదండలుగా ఉంటానని ఎమె ్మల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ వెటర్నరీ ఆర్గనైజేషన్ ఉమ్మడి జిల్లా మాజీ సైనికుల అధ్యక్షులు గుండా మధుసూదన్ చౌదరి, ఉపా ధ్యక్షులు కీతా రామకృష్ణవర్మ, కార్యదర్శి నెమ్మాది రామారావు, కోశాధికారి కె. వెంకన్న, కోఆర్డినేటర్ జంపాల వెంకన్న, ఉపేందర్‌లు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ కార్యకర్త మృతికి సంతాపం

పాలకవీడు, నవంబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని పాడ్యతండాకు చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పీక్యానాయక్ బుధవారం ఆకస్మికంగా మృతి చెందడంతో విషయాన్ని తెలుసుకున్న టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కిష్టపాటి అంజిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీక్యా నాయక్ పార్టీ కోసం ఎంతో శ్రమ పెట్టి పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో చాలా కృషి చేశారన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో మంద నాగయ్య, రమావత్ నరినాయక్, బండవత్ రామారావు, మునగాల సైదిరెడ్డి, భూక్యా రాజశేఖర్, బాణావత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కోదాడ రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త

వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రూరల్ ఎస్‌ఐ సాయిప్రశాంత్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సి, ఇన్సూ్యరెన్స్ కలిగి ఉండాలన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్‌తో పాటు మైనర్లకు వాహనాలు ఇచ్చినచో యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో ఎక్కించరాదన్నారు. ఆటోలు, ట్రాక్టర్లు, ట్రాలీలలో లౌడ్ స్పీకర్లు పెట్టినచో అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వాహనదారులంతా తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీస్ వారికి సహకరించాలన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్య అన్నదానం ప్రారంభం

చౌటుప్పల్, నవంబర్ 16 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ దేవాలయం నిర్మించిన 2006 సం.రం నుంచి నిరంతరంగా అయ్యప్ప మాల ధరించిన భక్తులకు నిత్య అన్నదానం చేయడం ఆయనవాయితా వస్తుందన్నారు. ప్రతి భకు _డు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భక్తులు అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఈ కార్యర్కమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, కౌన్సిలర్లు కాంశెట్టి శైలజ భాస్కర్‌గూప్త, తాడూరి శిరీష పరమేష్, బొడిగె అరుణ బాలక్రిష్ణ, ఆలె నాగరాజు, కొయయ్డ సైదులు, బండమీది మల్లేశం, రామాలయ చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బొంగు జంగయ్యగౌడ్, మంచికంటి భాస్కర్‌గుప్తా,



సుర్వి నర్సింహా, ఉబ్బు వెంకటయ్య, మొగుదాల రమేష్‌గౌడ్, ఊడుగు రమేష్, చింతల సాయిలు, పెద్దగోని రమేష్‌గౌడ్, అనిల్, సురేష్, రాము, సుక్క సుదర్శన్, చంద్రం, సురేస్, శ్రీనివాస్, సత_య్య, యాదయ్య, ఆంజనేయులు, కృష్ణ, బొడ్డు రాజేందర్‌రెడ్డి తదితరులున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 16 ప్రభాతవార్త



రైతులు పండంచిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం గ్రామ గ్రామాన విరివిగా ధాన్య కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తహశీల్దార్ శ్రీనివాస్ రాజు, సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డిలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సహకార సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర నిర్వాహకులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ నగేష్, డైరెక్టర్లు గడ్డం పెంటయ్య, రైతులు తదితరులున్నారు.

## జాగృతి పోలీసు బృందంచే అవగాహన సదస్సు

చౌటుప్పల్, నవంబర్ 16 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో జాగృతి పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో బుధవారం కళాశాల విద్యార్ధినీ, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాలు, షీటీం ఉపయోగాలు, సిసి కెమరాలు, బృణ హత్యలు, డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు ప్రమాదాల నివారణ, మానవ అక్రమ రవాణా, చదువు -విలువ అనే అంశాలపై బృదం సభ్యులు బండ్ల క్రిష్ణ, మంటి శంకర్, స్వామిలు కళా ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్



సిహెచ్.శ్రీనివాసరావు, అధ్యాపకులు గణేష్, శాలిని, ఉమ, హైమావతి, పద్మజ, సౌందివ్య, స్వప్న, బాల లిగం, శ్రావణ్ తదితరులున్నారు.

## ప్లాస్టిక్ కవర్ల వాడకంపై ఫెనాల్టీ

చౌటుప్పల్, నవంబర్ 16 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపల్ సంఘం ఆదేశాల మేరకు నిషేదిత ప్లాస్టిక్ బ్యాగులను వాడుతున్న వరక్త, వ్యాపార షాపుల్లో కవర్స్ దొరికినుందన షాపు యజమానులకు రూ.5700ల జరిమానా విధించినట్లు ఇంచార్జీ ఎస్ఐ హనుమాన్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ లింగయ్య, ఇఇ రేణు కుమార్‌లు తెలిపారు. పట్టణంలో పలు వాణిజ్య సముదాయాల్లో ప్లాస్టిక్ కవర్ల వాడకంపై వారు బుధవారం దాడులు చేసి జరిమానాలు విధించారు. దాడుల్లో 11 షాపుల్లో కవర్లు వాడుతున్నట్లు గుర్తించి వారికి ఫెనాల్టీలను విధించినట్లు వారు తెలిపారు.

## మహిళలు అర్థికాభివృద్ధి చెందాలి

### జిల్లా మహిళా అభివృద్ధి అదికారిణి నర్మద

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

మగ్గం శిక్షణ పొందిన మహిళలు అర్ధికంగా అబివృద్ధి చెందాలని జిల్లా మహిళాభి వృద్ధి అదికారి నర్మద కోరారు. జిల్లాకేంద్రంలోని వేల్పు సత్యం కాలనీలో దైవకృప వెల్ఫేర్ సొసైటి అద్వర్యంలో నిర్వహించిన మగ్గం శిక్షణ బుదవారంలో ముగి యటంతో ఈ సందర్భంగా డిడబ్ల్యూఓ నర్మద మాట్లాడుతూ దేశా భివృద్దిలో మహిళల పాత్ర కీలక మన్నారు.ప్రతి కుటంబం అర్ధికంగా ఎదుగు దలకు మహిళల కృషి ఉంటుందని తెలి పారు.శిక్షణ పొందినమహిళలకు వివిద బ్యాంకుల నుండి ముద్రలోన్లు ఇచ్చి ప్రోత్స హించడం జరుగు తుందని అన్నారు.ఈలోన్లు మెదటి విడతలో రెండవ విడితలో శిక్షణపొందిన వారితో పాటు రెండవ విడతలో శిక్షణ పొందుతున్న 60మందికి కూడా అవకాశం కల్పిస్తామని తెలిపారు .ఇంకా దైవ కృప వెల్ఫేర్ సొసైటి నిర్వాహకులు బానోత్ లోకేష్ మాట్లాడుతూ శిక్షణ పొందిన వారికి బ్యాంకునుండి రుణాలు వస్తాయని అర్థికంగా వెనకబడిన మహిళలు టైలరింగ్ ,మగ్గం శిక్షణ పొంది ఉపాది అవకాశాలు మెరుగు పరుచుకోవాలని కోరారు.మహిళల స్వయం ఉపాది కొరకు జిల్లాఅదికారులు సంపూర్ణ సహాయ సహకారాలు అంద చేస్తారని తెలిపారు.



రెండవ విడత శిక్షణప్రారంభం

రెండవ విడత శిక్షణప్రారంభం

దైవ కృప వెల్ఫేర్ సొసైటి అద్వర్యంలో బుదవారం రెండవ విడత టైలరింగ్,మగ్గం శిక్షణ ప్రారంబించారు .ఈ శిక్షణకూడా 45రోజులు ఉంటుందని అనంతరం డిఅర్‌డిఎ,యఫ.యం.యం సోషల్ సర్వీస్ సొసైటి సంస్థల శిక్షణ సర్టిఫికెట్ అందజేయడంజరుగు తుందన్నారు.ఈ కార్యక్ర మంలో డిడబ్ల్యూఓ సర్మదా,సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ నాగవాణి, సిడబ్ల్యూసి సభ్యుడు డేవిడ్ ,యప్.యం.యంకోఅర్డినేటర్ శ్రీకాంత్ ,డాక్టర్‌వీరన్న డాక్టర్ సూర్యకుమారి దైవకృప వెల్ఫేర్ నిర్వాహకులు బి లోకేష్‌లు పాల్గొన్నారు.

## లక్కారం చెరువులో చేప పిల్లల వితరణ

చౌటుప్పల్, నవంబర్ 16 ప్రభాతవార్త



మత్య్స కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా సిఎం కేసిఆర్ నిరంతరం పాటుపడుతున్నారని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. లక్కారంలోని పెద్ద చెరువులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కారులకు సమకూర్చిన ఉచిత చేప పిల్లలను బుధవారం చెరువులో వేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యర్కమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పాశం సంజయ్‌బాబు, ఉపాధ్యక్షులు పాశం కృష్ణ, కార్యదర్శి పాశం రఘుపతి, డైరెక్టర్లు పాశం లింగస్వామి, పాశం శ్రీనివాస్, పాశం రాజు, కృష్ణయ్య, అంజయ్య, మహేష్, వెంకటేశం, లింగస్వామి, చెన్నయ్య, చక్రవర్తి, రవినాయక్ తదితరులున్నారు.

# కేజీబీవి సమస్యలను పరిష్కరించాలి

### - టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్

కురవి, నవంబర్ 16, ప్రభాతవార్త:

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో సమస్యలను పరిష్కరించాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని నేరడ కేజీబీవి పాఠశాల ఎదుట ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబివిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి మూడు అంచెల పోరాటాలు చేస్తున్నామన్నారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కాంట్రాక్టు పేరుతో ఉద్యోగులతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండు చేశారు. ఈ నెల 26 న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ పూర్వరాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్, మండలాధ్యక్షులు గుండ్ల విజయ్ కుమార్, జిల్లా కౌన్సిలర్ దైద వెంకటేశ్వర్లు, సింగం మనోహర్, కడారి మల్లిఖార్జున్, గుగులోత్ వెంకన్న, బాలరాజు, వెంకటరాజు, పూర్ణచందర్, కిరణ్ కుమార్, సరస్వతి, కళ్యాణి, సునీత, సుహాసిని, వాణి, స్వరూప, శ్రావణి, పవిత్ర, విజయ, జ్యోతి, వసంతదేవి, భవిత, రాజేశ్వరి,పాల్గొన్నారు.



## హుజూర్‌నగర్‌కు అదనపు జిల్లా కోర్టు మంజూరు పట్ల హర్షం

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 16 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్‌కు అదనపు జిల్లా కోర్టును మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ న్యాయ, శాసనసభ వ్యవహారాల ముఖ్య కార్యదర్శి నరసింగరావు జీవో నెం.599 ద్వారా ఈఉత్తర్వులు జారీ చేశారు. హుజూర్‌నగర్‌కు అదనపు జిల్లా కోర్టు మంజూరి కొరకు గత కొన్ని సంవత్సరాలుగా ఇక్క డ న్యాయవాదులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఎట్టకేలకు న్యాయవాదుల కోరిక ఫలించి ప్రభుత్వం అదనపు జిల్లా కోర్టును మంజూరు చేయడం పట్ల న్యాయవాదులు బుధవారం హర్షం వ్యక్తం చేస్తూ, బాణసంచా పేల్చి మిఠాయిలు పంచి పెట్టి సంబరాలు జరుపుకున్నారు. అదనపు జిల్లా కోర్టు మంజూరు కొరకు పట్టు వదలని విక్రమార్కుడిలా అహర్నిశలు కృషి చేసిన బార్ అసోసియేషన్



అధ్యక్షులు సాముల రామిరెడ్డి, జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు బార్ అసోసియేషన్ తరుపున న్యాయవాదులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేరేడుచర్లలో ఈనెల 19న అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 16 ప్రభాతవార్త*

ఈనెల 19న నేరేడుచర్లలో అయ్యప్పస్వామి మహాపడి పూజ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అయ్యప్పస్వామి భక్తబృందం తెలిపారు. స్థానికప్రముఖ వ్యాపారవేత్త కొణతం కృష్ణారెడ్డి స్థలాన్ని విరాళంగా ఇవ్వగా ఈనెల 18న అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు ఈనెల 19న ఉదయం 10 గంటలకు విఘ్నేశ్వర హోమం, 12 గంటలకు అయ్యప్పస్వామి మహాపడిపూజ మహోత్సవం, మధ్యాహ్నం 1 గంటకు మహా అన్నదానం, సాయంత్రం 6 గంటలకు ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలి

*తిరుమలగిరి నవంబర్ 16 ప్రభాతవార్త*

రాష్ట్రంలో బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని భారత జాతీయ మహిళ సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లీశ్వరి అన్నారు. బుధవారం తిరుమలగిరి మున్సిపాలిటీకేంద్రంలో అత్యాచారానికి గురైన బాలిక కుటుంబాన్ని మహిళ బృందం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ మైనర్ బాలికపై రాజు అనే కామాంధుడు అత్యాచార యత్నం చేయబోగా షాక్‌కు గురై మృతి చెందటం బాధాకరమన్నారు. సమాజంలో చిన్న, పెద్ద, ముసలి అనే భేదం లేకుండా ఆడవారి మీద జరుగుతున్న ఘోరాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, మహిళలకు ఎన్ని చట్టాలు తెచ్చినా వాటి అమలులో ఘోరంగా విఫలమవుతున్నాయన్నారు. ఇప్పటికైనా మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నటువంటి వారిని చట్టరీత్యా కఠినంగా



శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళ సమాఖ్య సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అయిలపురం లక్ష్మి, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎండి.ఫయిదా, కార్యదర్శి ఎల్లంల గట్టమ్మ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేపలు పడుతూ విద్యుత్ షాక్‌కు గురై మృతి

*తిరుమలగిరి నవంబర్ 16 ప్రభాతవార్త*

రాష్ట్రంలో బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని భారత జాతీయ మహిళ సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లీశ్వరి అన్నారు. బుధవారం తిరుమలగిరి మున్సిపాలిటీకేంద్రంలో అత్యాచారానికి గురైన బాలిక కుటుంబాన్ని మహిళ బృందం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ మైనర్ బాలికపై రాజు అనే కామాంధుడు అత్యాచార యత్నం చేయబోగా షాక్‌కు గురై మృతి చెందటం బాధాకరమన్నారు. సమాజంలో చిన్న, పెద్ద, ముసలి అనే భేదం లేకుండా ఆడవారి మీద జరుగుతున్న ఘోరాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, మహిళలకు ఎన్ని చట్టాలు తెచ్చినా వాటి అమలులో ఘోరంగా విఫలమవుతున్నాయన్నారు. ఇప్పటికైనా మహిళలపై



అఘాయిత్యాలకు పాల్పడుతున్నటువంటి వారిని చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళ సమాఖ్య సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అయిలపురం లక్ష్మి, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎండి.ఫయిదా, కార్యదర్శి ఎల్లంల గట్టమ్మ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

*అడ్డగూడూర్, నవంబర్ 16 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును కురాకులు రవీందర్ ఆధ్వర్యంలో నిర్మించిన పెట్రోల్‌బంక్‌ను తుంగతుర్తి శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన మద్ది మల్లయ్య యాదవ్ ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మద్ది మురళి విద్యుత్ షాక్‌తో గాయాలు కావడంతో అతన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మానాయికుంట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షులు కాడారి సైదులు తండ్రి కదారి గంగయ్య ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గట్టుసింగారం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో 60 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. పలు కార్యక్రమాల్లో ఎంపిపి దర్శనాల అంజయ్య, జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి, సింగిల్‌విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ మేగారెడ్డి, జెడ్పి కోఆప్షన్ సభ్యులు జోసెఫ్, మండల కోఆప్షన్ సభ్యులు ఆంటోని, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, సత్యం గౌడ్, శ్రీరాముల అయోధ్య, మహేందర్‌నాథ్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



## గ్రంధాలయాలు విజ్ఞాన కేంద్రాలు

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 16 ప్రభాతవార్త*



గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గురువారం స్థానిక శాఖ గ్రంథాలయంలో తెలంగాణ ఏర్పాటు, అభివృద్ధి అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలోనే తెలంగాణరాష్ట్రం అభివృద్ధిపథంలో ముందుందని, విద్యార్థులు దేశానికి పట్టుగొమ్మలని పేర్కొన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, యువతీ యువకులు ప్రతి నిత్యం గ్రంథాలయాలను సందర్శించిన విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుర్రం మార్కండేయ, కార్యదర్శినక్క గిరిబాబు, కార్యవర్గ సభ్యులు పిల్లలమర్రి పుల్లారావు, శ్వేత, టిఆర్ఎస్ నాయకులు బొద్దుపల్లి సుందరయ్య,ఉపేంద్ర ప్రసాద్, గ్రంథాలయ సిబ్బంది హుసేన్, వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన కార్తీక దీపోత్సవం

*మేళ్ళచెరువు నవంబర్ 16 ప్రభాతవార్త*

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం దీపోత్సవం,దీప ప్రార్థనలు, ఆకాశ దీపోత్సవం, పంచామృతాభిషేకములు, పల్లకీ సేవలు, హారతులు, భజనలు, విశేష అర్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని నర్సింహాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలి

*మేళ్ళచెరువు నవంబర్ 16 ప్రభాతవార్త*



మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో బుధవారం జరిగిన టిఎస్ యుటిఎఫ్ మండల స్థాయి సమావేశంలో జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 20, 21 తేదీలలో నేరేడుచర్లలో జరుగు జిల్లా మహాసభలలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభల గోడపత్రికలను, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు శ్రీనివాస్, వీరయ్య, ఉపేంద్ర, సాయిబాబా, వీరస్వామి, ఏడుకొండలు, సుధాకర్, రిచర్డ్, గోవిందరావు, సత్యనారాయణ, రమేష్, రవికుమార్, హనుమంతరావు, పూర్ణిమ, రమాదేవి, అన్ని గ్రామాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అయ్యప్పస్వామి వారి సన్నిధిన ఘనంగా గుడిసేవలు

*మేళ్ళచెరువు నవంబర్ 16 ప్రభాతవార్త*



స్థానిక అయ్యప్పస్వామి వారి ఆలయంలో కార్తీక బుధవారం సందర్భంగా గుడిసేవలు, పంచామృతాభిషేకములు,హారతులు, పల్లకీసేవలు, భజనలు అత్యంత వైభవంగా జరిగాయి. దీక్ష స్వాములందరికి అన్నప్రసాద వితరణ దాత సాతులూరి సురేష్ దంపతులను ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమాలలో సాతులూరి మాధవరావు, నరేష్, గిరిస్వామి, ఆదినారాయణస్వామి,వెంకటరెడ్డిస్వామి శ్రీనివాసరావుస్వామితోపాటు పెద్ద సంఖ్యలో అయ్యప్పదీక్ష స్వాములు పాల్గొన్నారు.

# అయ్యప్ప శరణఘోషతో పులకరిస్తున్న గరిడేపల్లి

**- మాలాధారణ స్వాములకు అన్నదాన కేంద్రంగా విరాజిల్లుతున్న అయ్యప్ప దేవాలయం**

**- పంబా ఆరట్టు మహోత్సవానికి రంగం సిద్ధం**

*గరిడేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త*



స్వామియేం..అయ్యప్పో....అయ్యప్పో స్వామియే,,,అయ్యప్ప శరణం...స్వామి శరణం అంటు మండల కేంద్రమైన గరిడేపల్లి అయ్యప్ప శరణఘోషతో గత రెండు నెలలుగా పులకరించిపోతుంది....కరోనా ప్రభావంతో అయ్యప్ప మాలాధారణకు దూరమైన భక్తులకు ఈఏడాది శబరిమలైకు వెళ్లే అవకాశం కలగటంతో పెద్ద ఎత్తున అయ్యప్ప భక్తులు మాలాధారణ ధరించారు. దీంతో ఎటు చూసినా మాలాధారణ స్వాములే....ఎక్కడ చూసిన అయ్యప్ప భక్త జనులే అన్నట్లుగా మారిపోయింది..మండల



కేంద్రమైన గరిడేపల్లిలో భక్తులు, గ్రామస్తులు అందించిన విరాళాలతో కల్మల్‌చెర్వు రోడ్డులో అయ్యప్ప దేవాలయాన్ని 2015 సంవత్సరంలో నిర్మించారు. దేవాలయం నిర్మించిన దగ్గర నుంచి ఏటా అయ్యప్ప భక్తుల సంఖ్య పెరగటమే కాకుండా అయ్యప్ప మాలాధారణ ధరించిన వారికి ఎంతో అండగా నిలబడుతుంది. గరిడేపల్లి కాక ఇతర చుట్టు పక్కన ఉండే గ్రామాలకు చెందిన అయ్యప్ప భక్తులకు కూడా ఈ దేవాలయం అసరాగా నిలుస్తుంది. అయ్యప్ప భక్తుల మాలాధారణ సమయంలో అవసరమైన వాటిని దేవాలయం లోనే లభించే విధంగా ఆలయ కమిటి ఏర్పాట్లు చేస్తుంది. ఆలయం నిర్మించిన సమయం నుంచి ప్రతి ఏడాది అయ్యప్ప మాలాధారణ ధరించే సమయంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని దాతల సహకారంతో నిర్వహిస్తున్నారు. ప్రతి ఏడాది దీపావళి పండుగ అనంతరం ప్రతిరోజు స్వాములకు ఇక్కడ ఎంత మంది వచ్చినా అన్నదానం ఆలయ కమిటి ఆధ్వర్యంలో అందిస్తున్నారు. దీంతో గరిడేపల్లి అయ్యప్ప దేవాలయం స్వాములకు అండగా నిలిచే దేవాలయంగా గుర్తింపు పొందింది. అంతేకాకుండ ప్రతి ఏడాది నవంబర్ నెలలో ఉమ్మడి జిల్లాలో ఎక్కడ లేని వి ధంగా ఈ దేవాలయంలో పంబా ఆరట్టు మహోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. ఈ పంబా ఆరట్టు కార్యక్రమంలో స్వాములతో పాటు వేలాది మంది అయ్యప్ప భక్తులు పాల్గొంటారు. ఈ దేవాలయంలో ప్రతి నెల ఉత్తర నక్షత్ర పూజ, ప్రతి ఏడాది పిబ్రవరి నెలలో ఆలయ వార్షికోత్సవం, వినాయక చవితి పండుగ సందర్భంగా ఉత్సవాలు, నవంబర్ నెలలో మహా పడిపూజ, పంబా ఆరట్టుతో పాటు జనవరి నెలలో మకర జ్యోతి కార్యక్రమా లను ఘనంగా నిర్వహిస్తారు. ఈనెల 18న మహాపడిపూజ, పంబా ఆరట్టు ః ఈనెల 18న గరిడేపల్లి అయ్యప్ప దేవాలయంలో మహాపడి పూజ, పంబా ఆరట్టు మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి ఛైర్మన్ బొడ్డుపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బొం త సైదిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప దేవాలయంలో ఉమ్మడి జిల్లా ప్రాంతంలో ఎక్కడ లేని విధంగా గరిడేపల్లిలో పంబా ఆరట్టు మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పంబా ఆరట్టు కార్యక్రమంలో భాగంగా స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా శివారులోని చెరువులోకి తీసుకెళ్లి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.అదేరోజు రాత్రి మహాపడి పూజను నిర్వహించనున్న ట్లు తెలిపారు. ఈ పంబా ఆరట్టు కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. బ్రహ్మశ్రీ అయ్యప్ప సేవారత్న వెంకటేశ్ శర్మ ఆధ్వర్యంలో స్థానిక పురోహితులు కొంపెల్ల కృష్ణ శాస్త్రి, సుదర్శన వరద రాజన్, గురుస్వాములు వీరమళ్ల రమేష్, ఎడవెల్లి వెంకటరెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పాలకులు విఫలం

*మోటకొండూర్, నవంబర్ 16 ప్రభాతవార్త :*

కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని సిఐటియు జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు అన్నారు. ఈ నెల 27,28,29 తేదిల్లో యాదగిరిగుట్టలో జరిగే ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న నరేంద్రమోడి ప్రభుత్వం అసంగటిత కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని ట్రాలి అటో డ్రైవర్స్, వివిద రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తూ సమాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి



గాదగాని మానిక్యం, ఆలేటి బాలరాజు, బీరకాయల మల్లేశ్, చీరాల సత్యనారాయణ, వెంకన్న, రాములు, శంకర్, కర్ణాకర్, పాండు, గణేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో కవి సమ్మేళనం

*భువనగిరి, నవంబర్ 16 ప్రభాతవార్త :*

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కవి సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూరెళ్ల విటలాచారి హాజరై మాట్లాడుతూ ఏ ఊళ్లో అయినా స్వంత లైబ్రరీ స్థాపిస్తే ఆ గ్రంథాలయానికి 100 పుస్తకాలు అందిస్తానని అన్నారు. కవిత్వం ఏ ప్రక్రియలో రాసినా లోకానికి సందేశాలను ఇవ్వాలన్నారు. విశిష్ట అతిథి జిల్లా పరిషత సీఈఓ కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ మంచి పుస్తకం ఒక మంచి స్నేహితునితో సమానం అన్నారు. ఈ సమావేశానికి జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు జడల అమరేందర్ గౌడ్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో బండారు జయశ్రీ, శ్రీపాద శివప్రసాద్, పాండాల మహేశ్వర్, ఓవాజి మహేందర్, వైజయంతి, బాలయ్య, పాలకుర్తి రాంమూర్తి, అక్కెనపల్లి నర్సింహరావు, కాచరాజు జయప్రకాష్‌రావు, పొరెడ్డి రంగయ్య, వల్లాల విజయలక్ష్మి, మర్రి జయశ్రీ, గ్రంథ పాలకులు టి.మదుసూదన్‌రెడ్డి, యాదగిరి స్వామి తదితరులు పాల్గొన్నారు.




## వృద్ధులకు చేతి కర్రలు పంపిణి

*ఆత్మకూర్(ఎం), నవంబర్ 16 ప్రభాతవార్త :*

డాక్టర్ ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పారుపల్లిలో వృద్దులకు చేతికర్రలు, వాకర్ స్టాండ్‌లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధి ఆరుట్ల సుశీల మాట్లాడాతూ వృద్దులకు సమాజంలో సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్, ఎంపిటిసి బండ హంసమ్మ, సిపిఐ నాయకులు కె.హరిశ్చంద్ర పాల్గొన్నారు.



## జనావాసాల మద్య ఉన్న రైస్‌మిల్లును మూసివేయండి

*మోత్కూర్, నవంబర్ 16 ప్రభాతవార్త :*

మోత్కూర్ మున్సిపాలిటి పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో గల శ్రీ రాధ రైస్‌మిల్ జనావాసాల మద్య ఉన్నందున తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తరలించడం గాని, మూసివేయడం గాని చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారికి అన్నెపు వాడ ప్రజలు బుధవారం వినతిపత్రం అందజేశారు. రైస్ మిల్లు వల్ల శబ్ద కాలుష్యం, నీటి కాలుష్యం, దుర్వాసన ఏర్పడి ఈ ప్రాంత ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని మిల్లు నుండి వచ్చే తౌడ్ గాలిలో కలుషితమై గుడె, ఊపిరితిత్తులు మరియు శ్వాసకోస వ్యాధులకు ఈ ప్రాంత ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో యాదాద్రి భువనగిరి జిల్లా కలెకర్ అడిషనల్ కలెక్టర్‌కు సివిల్ సప్లై మేనేజర్, పరిశ్రమల అధికారికి, జిల్లా వైద్య శాఖ అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొరిగాల శ్రీనివాస్, ఎరుకల జహంగీర్, అన్నెపు యాదగిరి, అవిశెట్టి ముత్యం, కనుకు సతీష్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ సభ్యులకు బీమాపత్రాలు అందజేసిన ఎమ్మెల్యే

*మోత్కూర్, నవంబర్ 16 ప్రభాతవార్త :*



మోత్కూర్ ప్రెస్‌క్లబ్ సభ్యులకు ప్రెస్ క్లబ్ అద్యక్షులు మోత్కూర్ ప్రదీప్ శర్మ సహకారంతో పోస్టల్ బీమా పత్రాలను బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు దబ్బెటి రమేష్ గౌడ్, నర్సింగరావు, కూరెళ్ల వెంకట్, రమేష్, కృష్ణ, విష్ణు, యుగెందర్, బొడిగ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆద్వర్యంలో దుప్పట్ల పంపిణి

*భువనగిరి, నవంబర్ 16 ప్రభాతవార్త :*



సీనియర్ రొటీరియన్ ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు వనపర్తి మోమన్ పుట్టినరోజు సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు కద్ది వెంకట్‌రెడ్డి ఆద్వర్యంలో పట్టణ రోడ్లపై రైల్వే స్టేషన్, ఆర్టిసి బస్ స్టేషన్‌లో చలికి ఇబ్బందులు పడుతున్న పేదలకు దుప్పట్ల పంపిణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డం జ్ఞానప్రకాష్‌రెడ్డి, కొప్పుల రఘుపతిరెడ్డి, పక్కీరు కొండల్‌రెడ్డి, ఎండి.అనీఫ్ మేమన్, పున్నెపురెడ్డి సుమంత్‌రెడ్డి, జిల్లాల కొండల్‌రెడ్డి, మందడి వెంకట్‌రెడ్డి, వంగేటి సూర్యప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*మోత్కూర్, నవంబర్ 16 ప్రభాతవార్త :*



మున్సిపాలిటి పరిధిలోని జామచెట్ల బావి గ్రామానికి చెందిన పూజరి సత్తమ్మ ఇటీవల మరణించడంతో వారి దశదిన కర్మకు హాజరై ఆరాద్య ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ ఉద్యమకారుడు తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ బుధవారం వారి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరాద్య ఫౌండేషన్ సభ్యులు సైమన్, గనగాని నర్సింహ, దబ్బెటి రమేష్ గౌడ్, గనగాని బాస్కర్, మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కార్మిక ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

## తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఈదుల యాదగిరి

*సూర్యాపేట, నవంబర్ 16, ప్రభాతవార్త:*

నవంబర్ 21వ తేదీన జరిగే ప్రపంచ మత్స్య కార్మిక ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి ఒక్క ముదిరాజ్ కులస్తుడు జయప్రదం చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు ఈదుల యాదగిరి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్థానిక కోట మైసమ్మ గుడి ఆవరణలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర పరిశీలకుడు యాదగిరి తో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల జాతిపిత ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ఆదేశాల మేరకు ఈనెల 21న ప్రపంచ మత్స్య కార్మిక ఆయుర్వేద దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముదిరాజుల సమస్యల సాధన కోసం ఎమ్మెల్సీ బండా ప్రకాష్ ఎనలేని కృషి చేస్తున్నారని ముదిరాజులను బిసి-డి నుంచి బీసీఏలోకి మార్చే ప్రక్రియ ఆయన సారథ్యంలో సాకారం అవుతుందని ఆకాంక్షించారు. ఈ నెల 21న ప్రతి గ్రామంలో ప్రతి పట్టణంలో ముదిరాజుల జెండాను ఆవిష్కరింప చేసుకోవాలని తమ సమస్యల సాధన కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలోని 52 లక్షల మంది



ముదిరాజ్ కులస్తులను తెరాస ప్రభుత్వం గుర్తించి వారికి ఆర్థిక సహాయం చేసే విధంగా వారి జీవితాలలో తోడుగా నిలిచిందని గుర్తు చేశారు. ఉమ్మడి జిల్లాలో మంత్రి జగదీశ్ రెడ్డి సహాయ సహకారాలతో రానున్న రోజుల్లో ముదిరాజులు మరింత అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకుడు గంగారబోయిన శ్రీనివాస్ సూర్యాపేట మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు సారగండ్ల కోటేశ్వరరావు మాజీ అధ్యక్షులు గుంటి సైదులు దండు రేణుక సారగండ్ల వెంకటమ్మ డైరెక్టర్లు ఇండ్ల సురేష్ కోలా నిరంజన్ ఢిల్లీ పావని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్పస్వామి మహా పడిపూజలో పాల్గొన్న ఎంపీ బడుగుల

*సూర్యాపేట, నవంబర్ 16, ప్రభాతవార్త:*

పట్టణంలోని 32వ వార్డు నందు సైదులు నాయక్ స్వామి ఆధ్వర్యంలో బుధవారం శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి బడుగుల మాట్లాడుతూ, ప్రస్తుత యాంత్రిక జీవితంలో దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. అయ్యప్ప స్వాములు 41 రోజులు నిష్ఠతో, భక్తిభావంతో పూజలు నిర్వహించడం సంతోషకరమని, స్వామిని వేడుకుంటే భక్తుల కోరికలు తీరుస్తాడని ప్రగాఢ విశ్వాసం ఉందని



తెలియజేశారు. శ్రీ అయ్యప్పస్వామి మహా పడిపూజకు వార్డ్ కౌన్సిలర్ జహీర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బండారు రాజా, గుడిపూడి వెంకటేశ్వరరావు మరియు అయ్యప్పస్వామి భక్తులు పాల్గొని, స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నగదు బదిలీ వచ్చేవరకు పోరాటం ఆగదు

### జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి

*పెన్‌పహాడ్, నవంబర్ 16, ప్రభాతవార్త:*

గొల్ల కురుమల అందరికీ గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేసే వరకు పోరాటం ఆగదని గొర్రెలు మేకల పెనీపకనీదారుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి వీరబోయిన రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు ఈనెల 18న జరిగే మండల జిఎంపిఎస్ మహాసభను జయప్రదం చెయ్యాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొర్రెల పంపిణీ పథకంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని, సాదుకోవడానికి ఉపయోగపడే గొర్రెలను పంపిణీ చేయడంలో లోపం జరుగుతుందని, గొర్రెల పంపిణీలో అంతా అవినీతి జరుగుతుందని వెలికి తీసి, నగదు బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా వ్యాప్తంగా రెండు సంవత్సరాల నుండి పోరాటాలు నిర్వహించిన ఫలితంగా మునుగోడు ఎన్నికల ముందు నగదు బదిలీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, ఇప్పుడు ప్రభుత్వం మాట మార్చడం వల్ల గొల్ల కురుమలు ఆందోళన చెందుతున్నారని అన్నారు మునుగోడు ఎన్నికల ముందు నగదు బదిలీ చేస్తామని ప్రచార ఆర్భాటాలు చేసి గెలిచిన తర్వాత నగదు బదిలీ లేదు మళ్లీ గొర్రెలే అని చెప్పడం గొల్ల కురుమలను మోసం చేయడమే అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం గొర్రెల పంపిణీని ఎన్నికల స్టంట్ గా కాకుండా అభివృద్ధికి ఉపయోగపడేలా చూడాలని గొల్ల కురుమలు ఆర్థికంగా అభివృద్ధి కావాలి అంటే నగదు బదులు ఒకటే మార్గం అని, బదిలీ చేయకుంటే ఊరుకునేది లేదని ప్రభుత్వం పై మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ మాట తప్పితే గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని అన్నారు జిల్లా వ్యాప్తంగా గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో గొల్ల కురుమలందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఈ ప్రభుత్వంపై ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కన్నెబోయిన ఎర్రయ్య, సంఘము నాయకులు లోడంగి సంజీవరావు, వీరబోయిన వెంకన్న, కోమ్మనబోయిన నాగరాజు, లొడంకి పోలురాజు, సుంకరబోయిన బిక్షం, పాల్గొన్నారు.



## అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి

### ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్

*దేవరకొండ , నవంబర్ 16, ప్రభాతవార్త:*

పట్టణంలో అన్ని వార్డులలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ తెలిపారు, బుధవారం పట్టణంలోని 9వ వార్డులో రూ. 90 లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు, పట్టణంలోని 20 వార్డుల్లో పారిశుద్ధ్యని మెరుగుపరిచేందుకు అంతర్గత రోడ్ల నిర్మాణంతో పాటు డ్రైనేజీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతే రోడ్లకు మహార్దశ వచ్చిందని ఆయన అన్నారు, టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ప్రతి పల్లెకు రోడ్లు రావడమే కాకుండా ప్రతి గ్రామంలోనూ అంతర్గత రోడ్లు కూడా వచ్చాయని ఆయన గుర్తు చేశారు, దేవరకొండ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా మారిందన్నారు, అన్ని రకాల పథకాలు కలుపుకుంటే నియోజకవర్గానికి కోట్ల రూపాయలు వస్తున్నాయని ఎమ్మెల్యే వివరించారు, అభివృద్ధికి బాటలు వేయడమే ప్రభుత్వం లక్ష్యమని ఆయన తెలిపారు, మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ సిరందాస్ లక్ష్మమ్మ కృష్ణయ్య, జడ్పిటిసి మార్పాకుల అరుణసురేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు వేముల రాజు, ఏఈ రాజు ,బొడ్డుపల్లి కృష్ణ, 9 వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు,



## గ్రామ పంచాయతీ సిబ్బందికి తపాల భీమా

*మోటకొండూర్, నవంబర్ 16 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని నాంచారిపేట గ్రామ పంచాయతీ సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తపాల బీమా పథకంను సర ్పంచ్ పైళ్ళ వినోదా సుదాకర్‌రెడ్డి ఆద్వర్యంలో బీమా సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు ఏమి జరిగినా, వికలాంగులైన వారికి ప్రభుత్వం నుండి రూ.10 లక్షల భీమా వర్తిస్తుందని, సంవత్సరానికి రూ.400 చెల్లించి ప్రతీ ఒక్కరూ బీమా సౌకర్యాని ్న పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లేశ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు నాగరాజు, శ్రీలత, గందమల్ల రేణుక, కోఆప్షన్ సభ్యులు పైళ్ల నర్సిరెడ్డి, పైళ్ళ సుధాకర్‌రెడ్డి, సిబ్బంది గందమల్ల బిక్షపతి, నర్సమ్మ, ముత్తమ్మ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బురదమడుగులో పడి వ్యక్తి మృతి

*మోటకొండూర్, నవంబర్ 16 ప్రభాతవార్త :*



ప్రమాదవశాత్తు బురద మడుగులో పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని కధిరేగిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కదిరేనిగూడెం గ్రామానికి చెందని మేకల యాదిరెడ్డి(48) వ్యవసాయ క్షేత్రంలో పనిచేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు గట్టుపై నుండి జారి బుదరమడిలో పడడంతో ఊపిరి ఆడక మృతిచెందాడు. వ్యవసాయ క్షేత్రంలో ఉన్న స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందివ్వడంతో పాలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అతన్ని బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మదుసూదన్ తెలిపారు.

## ఘనంగా కుంభం రమణారెడ్డి వర్ధంతి

*వలిగొండ, నవంబర్ 16 ప్రభాతవార్త :*



దివంగత నేత వలిగొండ మాజి సర్పంచ్ కుంభం రమణారెడ్డి 20వ వర్ధంతిని బుధవారం స్థానిక ప్రధాన కూడలిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్ల పంపిణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి నూతి రమేష్ రాజు మాట్లాడుతూ కుంభం రమణారెడ్డి వలిగొండ సర్పంచ్‌గా 30 సంవత్సరాలు పనిచేసి ఆయన స్వతహాగా విద్యుత్ సబ్ స్టేషన్‌ను, బస్టాండ్‌ను, ఎస్సికాలనీ, హాస్పత్రికి స్థలాలు ఇచ్చి మంచితం చాటుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు కుంభం విద్యా సాగర్‌రెడ్డి, వెంకట పాపిరెడ్డి, జెడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, స్థానిక సర్పంచ్ బొల్ల లలిత శ్రీనివాస్, బత్తిని లింగయ్య, సహదేవ్, సైదులు, పాండు, నగేష్, కాసుల వెంకన్న, ఎమ్మె మల్లేశం, ఎండి.షరిఫుద్దిన్, రాచమల్ల తిరుపతి, గౌస్‌కొండ దనుంజి తదితరులు పాల్గొన్నారు.

## పైళ్ళను విమర్శించే అర్హత ఎంపిపికి లేదు

*వలిగొండ, నవంబర్ 16 ప్రభాతవార్త :*



భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డిని విమర్శించే అర్హత ఎంపిపి నూతి రమేష్‌కు లేదని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సమావేశంలో ఎమ్మెల్యే పైళ్ళ చేస్తున్న అభివృద్ధిని, ఎంపిపి అయినప్పటి నుండి ఎంపి నుండి ఎన్ని నిధులు తెప్పించి ఎంత అభివృద్ధి పరిచారో నిరూపించాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిధులు వెచ్చించి చేశారని పైళ్ళను విమర్శిస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. అద్యక్షులు ఎమ్మె లింగస్వామి, మండల ( కార్యదర్శి ఐటిపాముల రవీంద్ర, మండల ఉపాధ్యక్షులు నర్సింహ, సతీష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మ్యాథమెటిక్స్ లెక్చరర్‌ను నియమించండి

దేవరకొండ, నవంబర్ 16, ప్రభాతవార్త:

పట్టణంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మ్యాథమెటిక్స్ బోధించే లెక్చరర్ పోస్టును తక్షణమే భర్తీ చేయాలని కోరుతూ బుధవారం యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ మల్లయ్యకు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వంగూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో 2021 విద్యా సంవత్సరం నుండి నెలలు కావస్తున్నప్పటికీ మాథెమాటిక్స్ లెక్చరర్ లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో ఎంపీసీ గ్రూపులో చేర్పించారని కానీ వారి ఆశలన్నీ అడియాసలయ్యాయని వెంకటేశ్వర్లు



ఆవేదన వ్యక్తం చేశారు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మ్యాథమెటిక్స్ లెక్చరర్ ను ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ కు వినతి పత్రంలో యు ఎస్ ఎఫ్ఐ విద్యార్థుల సంఘం కోరింది, వినతి పత్రం అందజేసిన వారు యుఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ నాయక్, ఎం. కొటేష్ నాయక్, రాకేష్, అంజి, రాజు, సతీష్, పవన్ ,గణేష్, విద్యార్థులు ఉన్నారు,

# కింటా బియ్యం అందజేత

నూతనకల్, నవంబర్ 16, ప్రభాతవార్త:



మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన పెద్దింటి మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి బుధవారం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల తిరుమలరావు100 ఐ ల బియ్యాన్ని , ఆ కుటుంబానికి సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొచ్చర్ల బాబు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న తూముల వెంకటేశ్వరరావు సంద జ్యోతి గాజుల జీవిత సురేందర్ గాజుల ఉపేందర్ ఆంధ్రయ వీరస్వామి భద్రయ్య నాగయ్య మల్లయ్య చిరంజీవి వెంకన్న గంగయ్య రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు జ్ఞానామృత దేవాలయాలు

నవంబర్ 16, ప్రభాతవార్త:



గ్రంధాలయాలు నేటి ఆధునిక జ్ఞానామృత దేవాలయాలని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని గ్రంధాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్, మండల విద్యాధికారి బోయిని లింగయ్య అన్నారు. బుధవారం జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో గ్రంధాలయాలు వాటి ప్రాముఖ్యత అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే గ్రంథాలయాలకు వెళ్లి జ్ఞానాన్ని సముపార్జించుకోని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు గ్రంధాలయం వల్ల జ్ఞానం పెరుగుతుందని పుస్తకాలు చదవడం వల్ల జీవితాన్ని తీర్చిదిద్దుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ యాకయ్య గ్రంధాలయ కమిటీ సభ్యులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్, కారు ఢీకొని ఒకరు మృతి

ఆలేరు టౌన్, నవంబర్ 16, ప్రభాతవార్త:



ట్రాక్టర్ ఇండికా కారు ఢీకొని మంగళవారం రాత్రి ఒకరు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మండల కేంద్రం పరిధి బహదూర్ పేటకు చెందిన స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బదురుపేట చెందిన కోరుటూరి రాములు బహుదూర్ పేట నుండి మిల్లుకు ట్రాక్టర్లో ధాన్యం తరలిస్తుండగా ఎదురుగా ఇండికా కారు అతివేగంతో వచ్చి ఢీకొట్టడంతో ప్రమాదాన్ని తప్పించబోయి అక్కడికి అక్కడికే మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఉన్న మరో ఇద్దరు రైతులు జెట్ట ఉమా జట్ట మధు కు గాయాలు కాగా హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నరసింహాను మోట కొండూరు పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రాములు అకాల మరణంతో బంధువులు స్నేహితులు స్నేహితులు శోకసముద్రంలో తేలారు. పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య బహుదూర్ పేట మాజీ సర్పంచు జంపాల దశరథ, వార్డు కౌన్సిలర్ రాయపురం నరసింహులు టిఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కునీడే సంపత్, రైతు సమన్వయ సమితి బహుదూర్పేట అధ్యక్షులు కుళ్ల వెంకటేష్, పిఎసిఎస్ డైరెక్టర్ కుల సిద్ధులు, టిఆర్ఎస్ వార్డు అధ్యక్షులు వసరి బాలయ్య యూత్ అధ్యక్షులు పల్లె మహేష్, దింతుల ఎల్లేష్ వట్టిపల్లి సిద్దిరాజు, వస్పరి మల్లేశం మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఉత్తమ సేవలకు గుర్తింపు

నూతనకల్, నవంబర్ 16, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న కానిస్టేబుల్ పాష



చేస్తున్న సేవలను గుర్తించిఉత్తమ సేవ రివార్డును జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రాజేంద్రప్రసాద్ అందించినట్లు బుధవారం స్థానిక ఎస్సై వైప్రసాద్ తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బంది ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కరించుకుంటూ సేవలందించాలని ఇలాంటి రివార్డులు స్టేషన్ పరిధి నుండి మరెన్నో తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

ఆలేరు టౌన్, నవంబర్ 16, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో 2వ వార్డు సాయి గూడెం ముద్దేపాక సందీప్ కు కౌన్సిలర్ ఎర్ర దయామని దేవదానం ఆధ్వర్యంలో బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, స్వామి, సింగల్ విండో డైరెక్టర్ కుళ్ళ సిద్దులు, 6 వార్డు యూత్ అధ్యక్షులు పల్లె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపురంలో ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

రాజపేట, నవంబర్ 16 ప్రభాతవార్త



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన బల్ల అనిల్ (24) ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మంగళవారం మృతి చెందారు . స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ప్రకారం, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పాలకేంద్రం నుండి ఎప్పటిలాగే పాలను కొనుగోలు చేసుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తుండగా పాలక్యాను ద్విచక్ర వాహనం హ్యాండిల్ లో చిక్కుకొని వాహనం అదుపుతప్పి గ్రామంలో బస్ స్టాప్ సమీపంలో కరెంటు స్తంభానికి బలంగా ఢీ కొట్టింది. రోడ్డుపై పడిన బల్ల అనిల్ తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి కేసు నమోదు చేసుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో శవాన్ని పోస్టుమార్టం చేసిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. కాగా బల్ల శ్రీను పెద్ద కుమారుడైన అనిల్ మూగ చూడు కావడంతో గత రెండు నెలల నుండి పెన్షన్ పొందుతున్నాడు. బల్ల శ్రీను తండ్రి మహేశ్వరం ఇటీవల మరణించాడు. నెలరోజుల్లోనే ఆ కుటుంబంలో ఇద్దరు మరణించడం వల్ల తీవ్ర విషాదం నెలకొంది.

# బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

ఆత్మకూరు ఎస్, నవంబర్ 16, ప్రభాతవార్త:




గ్రామాల్లో బాల్యవివాహన నిర్గుణకు మహిళల నుండి చైతన్యనీ రావాలని మండల ఇంచార్జి వత్సవాయి లలిత అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జెండర్ అసమానతలపై మహిళా సంఘాలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో అడా మగ తేడా లేకుండా బాల్య వివాహాలనిర్మూలనకు పాటు పడాలని కోరారు. కార్యక్రమం లో సంఘుబంధం అధ్యక్షురాలు నీలమ్మ, తోట జ్యోతి, ఆవుల సంధ్య, బోల్క పద్మ మాధవి, కార్యకర్తలు నాయిని సైదులు, అలివేలు, జయలలిత తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

ఆలేరు టౌన్, నవంబర్ 16, ప్రభాతవార్త:



డి వై ఎఫ్ ఐ జిల్లా ప్రధానకార్యదర్శి అధ్యక్షతన నూతన కమిటీ బుధవారం ఎన్నుకోవడం జరిగింది. పట్టణ అధ్యక్షునిగా చేన్న రాజేష్ ఉపాధ్యక్షులుగా వడ్డెమాన్ విప్లవ్ మాదాని నవీన్ ఎక్కల దేవి భాస్కర్ ప్రధాన కార్యదర్శిగా బొనిగిరి గణేష్ సహాయ కార్యదర్శులుగా ఎలుగల శివ మొరుగాడి మౌర్య ఎండి అఖిల్ కోశాధికారిగా ఆది సుజిత్ కమిటీ సభ్యులుగా పాస్ కంటి ఉదయ్ ప్రశాంత్ నాగరాజు కృష్ణ ు నాగరాజు తదితరుల ను ఏకగ్రీవం ఎన్నుకోవడం జరిగింది.

# ఆలేరు అసెంబ్లీ కన్వీనర్‌గా చిరిగే శ్రీనివాస్

ఆలేరు టౌన్, నవంబర్ 16, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో 12వ వార్డుకు చెందిన చిరిగే శ్రీనివాస్‌కు బీజేపీ ఆలేరు అసెంబ్లీ కన్వినర్ గా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మంగళవారం నియామక పత్రం అందజేశారు. అని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీజేపీ జిల్లా అధ్యక్షులు కు రాష్ట్ర నాయకులు, నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు పాదయాత్రగా 500 మందితో కలెక్టరేట్‌కు పిలుపు

*రాజపేట, నవంబర్ 16 ప్రభాతవార్త*

రాజపేట మండలం రఘునాథపురం గ్రామాన్ని మండలం గా ప్రకటించాలని న్యాయమైన కోరికను వెంటనే అమలు చేయాలని 12 గ్రామాల ప్రజలు జేపీసీ ఆధ్వర్యంలో గురువారం 100వ రోజు రిలే దీక్ష పురస్కరించుకొని పాదయాత్రగా కలెక్టరేట్ కు 500 మందితో బయలుదేరుతున్నట్లు జేపీసీ నాయకులు తెలిపారు. బుధవారం వారు వివరాలు తెలుపుతూ బైక్ ర్యాలీగా 12 కిలోమీటర్లు యాదగిరిగుట్ట వరకు వెళ్లి శ్రీ స్వామి వారి పాదాల వద్ద కొబ్బరికాయలు కొట్టి అక్కడి నుండి ఏడు కిలోమీటర్లు పాదయాత్రగా కలెక్టర్ కార్యాలయం వద్దకు వెళ్లి వినతిపత్రం అందజేయనున్నట్లు తమ కోరికలను తెలుపనున్నట్లు చెప్పారు కలెక్టరేట్ సమీపంలో వంటావార్పు కార్యక్రమంతో సామూహిక భోజనాలను కూడా నిర్వహించనున్నట్లు విజయంతం చేయాలని కోరారు.



99 వ,రోజు దీక్ష: యదాద్రిబువనగిరి జిల్లా రాజపేట మండలం లోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం గెజిట్‌ను విడుదలచేయలని కోరుతు బుధవారం 99వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహారదీక్ష లో యదాద్రిబువనగిరి జిల్లా పద్మశాలీ సంఘము వారు దీక్ష శిబిరంలో జిల్లాపద్మశాలీ సంఘనీ అధ్యక్షుడు బింగి భిక్షపతి జిల్లాపద్మశాలి సంఘనీ ప్రధానకార్యదర్శి చిట్టిపోలు శ్రీధర్ బడుగుశంకర్ జిల్లాపద్మశాలి సంఘనీ సహాయకార్యదర్శి ఎలిమేటి కుమార్ బువనగిరి నివాసులు రచ్చ శ్రీరాములు అమృతం ఆంజనేయులు పాల్గొని సంగిభావం తెల్పారు మండల ఏర్పాటే లక్యంగా దీక్షలలో అన్ని గ్రామాల (జె.ఎ.సి) అఖిలపక్షనాయకులు పాల్గొన్నారు.

# పోస్టల్ పథకాలను వినియోగించుకోవాలి: సూపరింటెండెంట్ భూమయ్య

*రాజపేట, నవంబర్ 16 ప్రభాతవార్త*

తపాలా శాఖలో ప్రజలకు అనేక పొదుపు పథకాలు ఉన్నాయని పోస్టల్ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని బువనగిరి పోస్టల్ సూపరింటెండెంట్ కె.భూమయ్య అన్నారు.పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో రఘునాధపురం సబ్ పోస్ట్ ఆఫీస్ ఆవరణలో బుదవారం పొదుపు పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బువనగిరి పోస్టల్ సూపరింటెండెంట్ భూమయ్య పాల్గొని మాట్లాడారు.తపాలా శాఖలో ప్రజలకు అవసరమైన పొదుపు పథకాలతో పాటుగా వివిధ పోస్టల్ స్కీములపై ప్రజలకు అవగాహన కల్పించటానికి ప్రత్యేక మేళా ఏర్పాటు చేసినట్లు వివరించారు. పోస్ట్ ఆఫీస్ కి సంబంధించిన పొదుపు ఖాతాలు, సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, బీమా పాలసీ లతో పాటు వివిధ పోస్టల్ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించామని చెప్పారు. ప్రతి గ్రామంలో ఉన్న పోస్ట్ ఆఫీస్ లోని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ వద్ద పై ఖాతాలను ప్రజలు విరివిరిగా తీసుకోవాలని సూచించారు.



బ్యాంక్ ల కన్నాఎక్కువ వడ్డీ అందిస్తున్న పోస్టల్ పథకాలను ప్రజలు తీసుకోవాలని కోరారు. పోస్ట్ ఆఫీస్ పథకాలలో చేరి ఎక్కువ లాభం పొందడానికి ప్రజలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రఘునాధపురం సబ్ పోస్ట్ మాస్టర్ వి.బాలనర్సయ్య,పలు గ్రామాల బిపిఎం లు శ్రీనివాస్, చంద్రశేఖర్, బాలసిద్ధులు,రాజు,బుచ్చిరెడ్డి, హుస్సేన్, జ్యోతి, మురళి,స్వాతి,నవ్య, సంధ్య పోస్టల్ సిబ్బంది, ఖాతాదారులు, ప్రజలు, పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ

*మిర్యాలగూడ రూరల్, నవంబర్ 16 ప్రభాతవార*

పెండింగ్ సా ్కలర్‌షిప్, ఫీజురియంబర్ ్స మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిలా ్ల సహాయ కార్యదర్శి కుర్రా సైదానాయక్ అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటి అధ ్వర్యంలో విజేత కళాశాలలో సభ్యత ్వ నమోదు కార్యక్రమంలో అయన పాల్గొని మాటా ్లడుతూ రాష ్ట్ర ప్రభుత ్వం అధికారంలోకి వచి ్చ 8ఏండు ్ల గడుసు ్తనప ్పటికీ ప్రభుత ్వ విద్యారంగ బలోపేతం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న సా ్కలర్‌షిప్, ఫీజురీయింబర్ ్స మెంట్ విడుదల చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సా ్కలర్‌షిప్, ఫీజురీయంబర్ ్స పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో వదూద్, సమద్, ఉపేందర్, తరుణ్, హేమంత్, అకాష్, సమీర్ తదితరులు



# బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

*మిర్యాలగూడ క్రైం, నవంబర్ 16 ప్రభాతవార*

భారతీయ జనతా పార్ ్టీ మిర్యాలగూడ నియోజకవర ్గ కనీ ్వనర్‌గా బాణావత్ రతన్‌సింగ్‌నాయక్ నియామకం అయ్యారు. పట్టణంలోని ప్రకాష్‌నగర్‌కు చెందిన రతన్‌సింగ్‌ని నియోజకవర ్గ కనీ ్వనర్‌గా నియమిస్తూ రాష ్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ బుధవారం ఉత ్తరు ్వలు జారీ చేశారు. గిరిజన నేతగా రతన్‌సింగ్ సేవలు గురి ్తంచిన పార్ ్టీ గతంలో జిలా ్ల కార్యదర్శిగా నియమించింది. ఈ సందర్భంగా రతన్‌సింగ్ మాటా ్లడుతూ కేంద్రం అభివృది ్ధ కార్యక్రమాలను ప్రజలు వివరించి టిఆర్ఎస్ అవినీతి అక్రమాలపై ప్రజలను చైతన్యవంతం చేసి బిజెపిని బలోపేతం చేసా ్తనన్నారు. తన నియామకానికి సహకరించిన జిలా ్ల అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడి ్డకి కృతజ్ఞతలు



# ప్రభుత్వ పథకాల అమలుపై అధికారులతో ముఖాముకి

*త్రిపురారం, నవంబర్ 16 ప్రభాతవార*

కేంద్ర, రాష ్ట్ర ప్రభుతా ్వలు వివిధ పథకాల క్రింద అమలు చేసు ్తన్న అభివృది ్ధ, సంక్షేమ పథకాలు క్షేత్రసా ్థయిలో ఎలా అమలవుతున్నాయి. వాటి వల ్ల కలిగే ప్రయోజనాలను కేంద్ర శిక్షణాధికారులతో అడిగి తెలుసుకున్నారు. మండలంలోని నీలాయిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర ్పంచ్ ముడిమాల కొండమ్మతో బుధవారం నిర ్వహించిన గ్రామీణాభివృది ్ధ వైద్య అరోగ్యశాఖ, ఉపాధిహామీ, సమగ్ర శిశు అభివృది ్ధ పథకం, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల అధికారులతో పథకాల నిర ్వహణ, అమలు వాటి వలన గ్రామాభివృది ్ధకి జరిగే ప్రయోజనాలు, వాటి వినియోగం ప్రజా భాగసా ్వమ ్యం అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 14 నుండి 18 వరకు కేంద్ర సెక్రటేరియేట్ అధికారుల సభ్యులు దీపక్‌శర్మ, అనిల్‌చౌదరి, ఈతుమాలిక్, వర ్షసోనిలకు డిఅర్‌డిఎ కోర్ ్స డైరెక్టర్ బాలకృష ్ణ, పంచాయతీ కార్యదర్శి వాణిలు అంగన్‌వాడీ కేంద్రం, శ్మాశానవాటిక, వననర ్సరీ, బ్యాంకింగ్, సేవలపై క్షేత్రసా ్థయి పరిశీలనలో వివరించారు. ఎంపిఓ బిక్షంరాజు, ఎఇలు రవీందర్‌రెడి ్డ, వెంకట్‌రెడి ్డ, మోహన్‌గాంధీ, వ్యవసాయాధికారి సరిత, ఎఆర్ఐ ఝూనీ ్స, వైద్యాధికారి డాక్టర్ రమావత్ శంకర్, ఎపిఎం అశోక్,



# దశదినకర్మకు హాజరు కావాలి

*ఆలేరు టౌన్, నవంబర్ 16, ప్రభాతవార్త:*

ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పితృవియోగంతో గుండాల మండలం పారుపల్లి గ్రామం లో జరిగే దశదినకర్మకు హాజరుకావాలని, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు పెరపు రాములు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఖమ్మంపల్లి శ్రీరాములు బీసీ సంక్షేమ నాయకులకు బుధవారం పిలుపునిచ్చారు.



# ఎమ్మెల్యే కృషికి ధన్యవాదములు

*నార్కట్‌పల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త*



బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తి చేసేందుకు నిర్విరామంగా కృషి చేస్తున్న నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యకు టీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ యానాల అశోక్ రెడ్డిలు ధన్యవాదాలు తెలిపారు.బుధవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రాజెక్టును మూడు నెలల్లో పూర్తి చేసి లక్ష ఎకరాలకు సాగునీరు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్దేశాలతో రాష్ట్ర మంత్రులు కేటీఆర్ మరియు జగదీశ్వర్ రెడ్డిల సహకారంతో పూర్తి చేస్తుండడంపట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ప్రాజెక్టు ద్వారా నకిరేకల్ నియోజకవర్గంతోపాటు మునుగోడు, నల్లగొండ ప్రాంత రైతులకు కూడా సాగు నీరందుతుందని అన్నారు.ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విశేషమైన కృషి చేస్తున్నారని, భూసేకరణ కొరకు 20 కోట్లు కూడా మంజూరు చేయించారని తెలిపారు.

# కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలి: వీరారెడ్డి

*మిర్యాలగూడ అర్బన్, నవంబర్ 16 ప్రభాతవార*

కేంద్ర ప్రభుత ్వం అవలంభిసు ్తన ్న కార్మిక వ్యతిరేక విధానాలపై




బలమైన పోరాటాలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి తుమ్మల వీరారెడి ్డ అన్నారు. బుధవారం పట ్టణంలోని సిఐటియు కార్యాలయంలో జెండా అవిష ్కరించి అనంతరం జరిగిన మహాసభలో అయన మాటా ్లడుతూ కార్మికుల శ్రమ శకి ్తని కారొ ్పరేట్ శకు ్తలకు మోదీ ప్రభుత ్వం దోచిపోడుతుందన్నారు. సామాజిక భద్రత చట ్టం రదు ్దకు ప్రభుత ్వం కు ట్రలు పన్నుతున్నదని, ఎనిమిదేళ్ల కాలంలో మోదీ ఒక ్క ఉద్యోగాన్ని భర్ ్తీ చేయాలేదన్నారు. డిసెంబర్ 11, 12 తేదీల్లో చిట్యాలో ్ల జరిగే సిఐటియు జిలా ్ల మహాసభలు విజయవంతం చేయాలన్నారు. సిఐటియు జిలా ్ల నాయకులు డాక ్టర్ మలు ్ల గౌతమ్‌రెడి ్డ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిలా ్ల ఉపాధ్యక్షులు డబీ ్బకార్ మల్లే ్ష్, అల్ హమాలి వర ్కర్ ్స యూనియన్ జిలా ్ల అధ్యక్షులు తిరుపతి రాంమూరి ్త, యుటిఎఫ్ రాష ్ట్ర కార్యదర్శి నాగమణి, కేశవులు, రామచంద్రు, పార ్వతి, బిఎంనాయుడు, రాజు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో గ్రాఫర్స్ ట్రేడ్ ఎక్స్పోను జయప్రదం చేయండి

*సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 16 ప్రభాతవార్త*



తెలంగాణలో ఈ నెల 18 నుంచి మూడు రోజుల పాటు జరిగే అతిపెద్ద ఫోటో గ్రాఫర్ల ఫోటో ట్రేడ్ ఎక్స్పో పండుగను జయప్రదం చేయాలని కోరుతూ రూపొందించిన వాల్ పోస్టర్లను బుధవారం మండల ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి ఎస్ఐ యుగేందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఎస్‌కె.పాషా, గౌరవ అధ్యక్షులు పాలకుర్ల యాదయ్య, నీళ్ల రాజు, చిలువేరు శంకర్, మందుగుల సాయి, గడ్డం రాజు, నాగరాజు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన ఎ.రామవ్వకు 42 వేలు, జి.లక్ష్మికి 24 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు



కాగా అట్టి చెక్కులను టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. చెక్కుల మంజూరు పట్ల లబ్ధిదారులు సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు అందె సురేష్, గ్రామ సర్పంచ్ పాశం సరోజన దేవారెడ్డి, ఏఎంసి చైర్మన్ కొండా రమేష్‌గౌడ్, గ్రామ ఎంపిటిసి ల్యాగల శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ జబ్బార్, మండల ఉపాధ్యక్షులు కొండ ఆంజనేయులు, ఆకుల మురళజమోహన్‌లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రూ.10 లక్షల భీమా చెక్కు పంపిణీ

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన బోయిని సత్తయ్య



గత ఎనిమిది నెలల క్రితం ప్రమాదవశాత్తూ చెరువులో పడి మృతిచెందగా, స్టార్ హెల్త్ కంపెనీలో ఇన్సూరెన్స్ చేసి ఉండగా ప్రమాదభీమాకు సంబంధించి రూ.10 లక్షల చెక్కును బుధవారం మృతుని కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. స్టార్ హెల్త్ కంపెనీ హైదరాబాదులో అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్ చంద్రశేఖర్, స్టార్ హెల్త్ సేల్స్ మేనేజర్ కాంపెల్లి రాముతో కలిసి మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్టార్ హెల్త్ ఏజెంట్ బుక మహేష్, కట్ట హరీష్, తోట అఖిలేష్ ఉన్నారు.

## చిట్‌ఫండ్ మోసంతో కేసు నమోదు

వేములవాడరూరల్, ప్రభాతవార్త :

వేములవాడ రూరల్ మండలం లింగంపల్లికి చెందిన రవీందర్ అనే వ్యక్తి సిరిసిల్లలోని శుభనందిని చిట్‌ఫండ్‌లో కొంతకాలంగా చిట్ కడుతుండగా అట్టి డబ్బులు బ్రాంచ్ మేనేజర్ అకౌంట్‌లో వేయటం లేదని ప్రజలను మోసం చేస్తున్నాడని తెలిసి ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం రవందర్ ఐదు లక్షలకు గాను ప్రతినెలా చిట్ కడుతూ చిట్టి బుక్‌నందు నమోదు చేయిస్తూ ఉన్నాడు కానీ గత కొన్ని రోజుల కిందట డబ్బులు చెల్లించడానికి ఆఫీస్‌కు వెళ్ళినప్పుడు చిట్ కట్టడం లేదని తెలుపగా విచారించగా తనతో పాటు చాలా మంది డబ్బులు కూడా అకౌంట్‌లో వేయట్లేదని తెలిసి తాను వేసిన డబ్బులు 1,79000 రూపాయలు ఇవ్వాలని మేనేజర్ మరియు యాజమాన్యాన్ని అడుగగా నిర్లక్ష్యంగా వ్యవహరించారని అట్టి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## అనారోగ్యంతో వృద్ధుడు ఆత్మహత్య

వేములవాడరూరల్, ప్రభాతవార్త :

వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామానికి చెందిన పొన్నం లచ్చయ్య(63) అనే వృద్ధుడు మంగళవారం రాత్రి ఇంట్లో దూలానికి ఉరివేసుకుని మరణించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం లచ్చయ్య గత కొంతకాలంగా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ చికిత్స తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో అట్టి అనారోగ్య బాధను తట్టుకోలేక జీవితం మీద విరక్తి చెంది ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకుని మరణించినట్లు భార్య దేవవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి ఔదార్యం

### - నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండల కేంద్రానికి చెందిన శివరాత్రి రాజు అనే వ్యక్తి



ప్రమాదవశాత్తూ రెండు రోజుల క్రితం మరణించగా అతని కుటుంబ సభ్యులకు ఉపసర్పంచ్ తిరుపతి ఐదువేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థికసాయం అందించిన తిరుపతికి రాజు కుటుంబ సభ్యులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు రెడ్డి పర్శరాములు, బాలకిషన్, టిఆర్ఎస్ నాయకులు నూలుగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలం చిన్నలింగాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు రేగుల అనిల్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి



సహాయనిధి చెక్కులను సర్పంచ్ అవినాష్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు లబ్ధిదారుల తరపున స్థానిక నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అవినాష్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు రేగుల అనిల్ కుమార్, ఏఎంసి డైరెక్టర్ రాజేశ్వరరావు, మండల రైతు సెల్ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు శ్యాగ దేవేందర్, పిట్ల రవి, కొండేటి తిరుపతిరెడ్డి, వార్డు మెంబర్ గుర్రం రవీందర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ను అభినందించిన జడ్పిటిసి గుండం నర్సయ్య

ముస్తాబాద్, ప్రభాతవార్త : సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపికైన సందర్భంగా తుర్కపల్లి సర్పంచ్ కాశోల్ల పద్మ దుర్గాప్రసాద్ దంపతులను జడ్పిటిసి గుండం నర్సయ్యతో కలిసి ప్రజాప్రతినిధులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మహిళా ప్రజాప్రతినిధిగా నేషనల్ బహుజన సాహిత్య అకాడమీ అవార్డుకు సర్పంచ్ పద్మ ఎంపిక కావడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస గ్రామశాఖ అధ్యక్షులు జవ్వాజి బాలకృష్ణగౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రొడ్డ దేవదాస్, తెరాస మాజీ గ్రామశాఖ అధ్యక్షులు నగునూరి చందు, అంకని రంజిత్, అంకని ఎల్లం, వార్డు సభ్యులు రామస్వామి, జోగెల్లి నాగరాజు, మచ్చ నర్సింగము, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



## ప్రజలను చైతన్యవంతులను చేయడంలో జర్నలిస్టుల పాత్ర అభినందనీయం

రుద్రంగి, ప్రభాతవార్త :

ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రజలను చైతన్యవంతులను చేయడంలో దేశ పాత్రికేయుల పాత్ర ఎంతో అభినందనీయమని రుద్రంగి జడ్పిటిసి గట్ల మీనయ్య అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా రుద్రంగి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజలను చైతన్య పరుస్తూ అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలను ప్రజలకు చేరవేస్తూ జర్నలిస్టులు చేస్తున్న సేవ మాటల్లో వర్ణించలేనిదని పేర్కొన్నారు. అందుకే పత్రికా వ్యవస్థ ప్రజాస్వామ్య దేశంలో 4వ స్తంభంగా పేర్కొనబడినదని వివరించారు. అలాగే భారతదేశంలో మీడియా వ్యవస్థ ఎంతగానో అభివృద్ధి చెందిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉత్తమ పాత్రికేయ మిత్రులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సత్కరించడంతో పాటు సంక్షేమ నిధి కింద ప్రత్యేకంగా ప్రతికలకు ప్రభుత్వం నిధులు కేటాయించిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం మండల పాత్రికేయ మిత్రులకు పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రజా వ్యతిరేక విధానాలపై రైతు సంఘం పోరాడుతోంది

### - రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకటరెడ్డి

వేములవాడ, ప్రభాతవార్త :

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, రైతులకు మద్దతుగా రైతు సంఘం పోరాడుతోందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు వర్ణ వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం



వేములవాడ డివిజన్ కేంద్రంలో జిల్లా రైతు సంఘం రెండవ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వాలు రైతులపై మోపనున్న విద్యుత్ చట్టం బిల్లును వ్యతిరేకిస్తూ రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు రెండో మహాసభలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు రామంచ అశోక్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్తికాంత అశోక్, ఐద్వా జిల్లా నాయకురాలు జవాజి విమల, సిఐటియు జిల్లా నాయకులు గురజాల శ్రీధర్, పార్టీ నాయకులు పర్శరాములు, రైతులు పాల్గొన్నారు.

## నవంబర్ 20 నుండి రాష్ట్రీయ వాలీబాల్ పోటీలు

వేములవాడ, ప్రభాతవార్త : స్వర్గీయ చెన్నమనేని రాజేశ్వర్‌రావు శత జయంతి సందర్భంగా వేములవాడలో నవంబర్ 27 నుండి 30 వరకు 7వ రాష్ట్రీయ వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు తెలిపారు. బుధవారం వేములవాడ పట్టణంలోని సంగీత నిలయంలో క్రీడా పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో వేములవాడలో సేవ్స్ కప్ క్రీడా పోటీలు నిర్వహించామని గ్రామీణ ప్రాంతాల్లో కూడా యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల యువతీ యువకులు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తే మంచి అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ క్రీడల్లో యువతీ యువకులు రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కిషన్‌రావు, గిన్నె లక్ష్మణ్ జనరల్ సెక్రటరీ, శ్రీ కుమార్ టోర్నమెంట్ ఆర్గనైజర్ తదితరులు పాల్గొన్నారు.



# తీదేడులో మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

*చింతపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త*

చింతపల్లి మండల పరిధిలోని తీదేడు గ్రామానికి చెందిన సందె మల్లిగారి లక్ష్మమ్మ, రాసిక లింగయ య్య, వీరమళ్ల నర్సి ంహా ఇటీవల గ్రామానికి చెందిన ముగ్గురు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందినసర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి, ఐఎన్‌టియుసి జిల్లా నాయకులు మద్రు పాండురంగారావు, పిఏసిఎస్ డైరెక్టర్ తిరుమలి పాపయ్యలు సందె లక్ష్మమ్మ కుటుంబానికి రూ.5 వేలు, రాసిక లింగయ్య కుటుంబానికి రూ.5 వేలు, వీరమళ్ల నర్సి ంహా కుటుంబానికి రూ.1 వేయి, అదేవిధంగా మూడు కుటుంబాలకు 25 కేజీల బియ్యం, నగదును అం దజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మూడు కుటుంబాల నుండి ముగు గ్రరు వ య్యకు _లు చనిపోవడం బాధాకరమనా న్నరు. బాధిత కుటుంబాలను సందర్శించి వారికి అన్ని విదాలుగా చేయూత న ందిస్తామన్నారు. నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట మద్రు పాండురంగారావు, తిరుమలి



పాపయ్య, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్‌యాదవ్, శ్రీను, సందె లక్ష్మయ్య, పల్లేటి నర్సి ంహా, గంటెల శ్రీనివాస్, మల్లిగారి యాదయ్య, సందె వెంకటయ్య, సందె రాములు, రామలింగం, రాసిక శంకర్, శ్రీను, వీణారావు, దాసరి మారయ య్య తదితరులున్నారు. కొరివి గిరి

# సర్వ్ సిబిఆర్ సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

## - సంస్థ ఆధ్వర్యంలో ముమ్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు

*చింతపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త*




చింతపల్లి మండలంలోని గొడకొండ్ల గ్రామపంచాయితీ పరిధిలో సర్వ్ సిబిఆర్ సంస్థ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో వికలాగులకు స్వచ్ఛంద సేవా సంస్థ వారి సహకారంతో బుధవారం విక లాంగులకు ట్రై సైకిళ్లను, దుప్పట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్వ్ సిబిఆర్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా.అనిల్‌కుమార్ మాట్లా డుతూ వికలాంగులు అన్ని రంగాలలో రాణించాలని అప్పుడే సమాజంలో గుర్తింపు పొందు తారని వారు పేర్కొనా న్నరు. గతంలో సర్ వ్ సిబిఆర్ సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో నాంపల్లి, మద్రిగూడ, చింతపల్లి, యాచా రం మ ండలాల్లో సర్వ్ సిబిఆర్ ఆధ్వర్యంలో ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వ హించబడ్డాయన్నారు. అదేవిధంగా హెల్త్ క్యాంపులు కూడా నిర్వహించామని, నిరుపేద విద్యార్థులకు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు కూడా అందించడం జరిగిందన్నారు. తిరిగి సర్వ్ సిబిఆర్ ప్రాజెక్ట్ ముమ్ముందు మరెన్నో కార్యక్రమాలు చేప ట్టేందుకు సిద్దంగా ఉందన్నారు. కొన్ని అనివార్య కారణాల వలన కొంత జాప్యం జరిగిందని తిరిగి సంస్థ అందరి చేయూత అందించేందుకు ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా స్వ చ్ఛంద సేవా కార్యక్రమాలు ముమ్మరం చేయనున్నట్లు పేర్కొ న్నారు. అదేవిదంగా దాతలు ఈ సంస్థకు చేయూత నందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్యార పోషయ్య, ఎండి.కలీల్‌బేగ్, మామిడి పరమేష్, వీరి వెంట సంస్థ సిబ్బంది మీనాక్షి, ఎస్.కుమార్, టి.ధనలక్ష్మి, ఎ.శ్రీ ని వాస్, సర ్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, గొడకొండ్ల వార్డు మెంబర్లు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్ యుటిఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

*చింతలపాలెం నవంబర్ 16 ప్రభాతవార్త*



టిఎస్ యుటిఎఫ్ జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని ఆ సంఘ మండల శాఖ అధ్యక్షుడు కె.శివరాం కృష్ణారెడ్డి పిలుపునిచా ్చరు. బుధవారం మండలకేంద్రంలోని జడ్‌పిహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో జిల్లా కార్యదర్శి శ్రీ దేవి ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేరేడుచర్ల మండల కేంద్ర ంలో ఈనెల 20, 21 తేదీలలో నిర్వహించే టిఎస్ యుటిఎఫ్ జిల్లా మహాసభలలో అత్యధికంగా పాల్ ్గని సభల ను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి బాబు, మహిళ ఉపాధ్యక్షురా లు మణికుమారి, నారాయణరావు, శ్రీనివాసచారి, హర్షవర్ధన్, కాలిక్, బ్రహ్మయ్య, ప్రభాకర్, రామకృష్ణ, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల సమస్యలు

## త్వరితగతిన పరిష్కరించాలి

*మఠంపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త*

పోడు భూములు సాగు చేసుకుంటున ్న ప్రతి ఒక్కరికి హక్కు పత్రాలు ఇచ్చే విధంగా ప్రభుత ్వం తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ నాయకులు భూక్య పాండునాయక్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములను గురి _ంచి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, దీనిలో భాగంగా రెవిన్యూ అధికారులు పోడు భూముల సర్వేను పూర్తి చేస్తున్న సందర్భంలో పోడు భూములు సాగు చేసుకుంటున్న ప్రతి ఒక ్కరికి ప్రభుత్వం హక్కు ప త్రాలు ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, పోడు భూములు చేసుకుంటున్న గిరిజనులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార ్యక్రమంలో శాగంరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, బాలునాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 16 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్ట్ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీ నర్‌గా శేఖర్‌రెడ్డి ఎన్నిక కావడం పట్ల పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తనను నియ మించిన బిజెపి రా ష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్‌కు, సహ కరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావుకు, రాష్ట్ర నాయకులు గట్టు శ్రీకాంత్‌రెడ్డికి, భాగ్యరెడ్డికి కృతజ్ఞ తలు తెలిపారు. పార్టీకి అన్ని వేళలా అందుబాటులో ఉంటూ అందరితో కలిసి నడుస్తానని, బేధాభిప్రాయాలు లేకుండా పార్టీని ముందుకు తీసుకు వెళతానని, 2024లో హుజూర్‌నగర్ నియో జకవర్గంలో భారతీయ జనతాపార్టీ గెలుపే దిశగా పని చేస్తానని అన్నారు. ఈ కార్య క్రమంలో గరిడేపల్లి మండల అధ్యక్షులు అందె కోటయ య్య, పోంచర్ల టౌన్ అధ్యక్షులు ముస్కుల చంద్రారెడ్డి, పోంచర్ల మండల అధ్యక్షులు కుందూరు కోటిరెడ్డి, మఠంపల్లి మండల అధ్యక్షులు దుండిగల ఎల ్లయ్య, పొనగండ్ల సత్యనారాయణరెడ్డి, ధేనుమకొండ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన వీరేశం

*కట్టంగూర్, నవంబర్ 16 ప్రభాతవార్త*

మండలంలోని భాస్కర్లబావికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకులు యన్నా వెంకట్‌రెడ్డి తండ్రి అంజిరెడ్డి బుధవారం మృతిచెందడంతో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి, కట్టంగూర్ ఎంపిటిసి 2 మాద యాదగిరి, మాజీ ఎంపిపి కొండ లింగస్వామి, పాల్వాయి లింగారెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీల పోస్టర్ విడుదల

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 16ః*



హాలియా మున్సిపాలిటీ పరిధిలో యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ అధ్వర్యంలో ఈనెల 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నిర్వహించే నియోజక వర్గ స్థాయి క్రీడాపోటీల పోస్టర్‌ను బుధవారం అవిష్కరించారు. ఈసందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే పోటీల్లో కబడ్డీ, చెస్, టెన్నికైట్, క్యారం, సాంగ్స్, క్విజ్ తదితర పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పగ డాలనాగరాజుయాదవ్, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు ఎమ్‌డీ సాజిద్, నర్సి ంహా, మేకల శ్రీకాంత్, వసంత్‌కుమార్, పవన్, రాజశేఖర్, సతీష్‌రెడ్డి, శ్రీకాంత్, సతీస్, నవీన్, ప్రవీణ్, ప్రకాష్‌రెడ్డి, చారి, వినోద్ పాల్గొన్నారు.

# జీవితాలను ఫణంగా పెడుతున్న ఫ్రంట్‌వారియర్స్

*కొండమల్లేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త*

జాతీయ పత్రిక దినోత్స వం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ సమాజంలో జరుగు తున్నటువంటిప్రతి సంఘటనను, విషయాన్ని ప్రజలకు చేరవేస్తూ ఫ్రంట్ వారియర్స్‌గా ఉంటూ వారి జీవితాలు పణంగా పెట్టి సేవ చేస్తున్నటువంటి మీడియా ప్రతినిధులందరికీ పత్రిక దినోత్స వ శుభాకాంక్షలు తెలిపారు. పత్రికలు సమాజంలో జరుగుచున్నటువంటి ఘోరాలు నేరాలు ప్రజలకు తెలియ పరుస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తూ ఉన్నాయన్నారు. రాజకీయం పరంగా కూడా ప్రజలను చైతన్యపరిచే విధంగా ఉన్నాయన్నారు. అదేవిధంగా ప్రజలకు కావలసినటువంటి హక్కులు పొందే విధంగా ప్రజల హక్కులను ఎప్పటి కప్పుడు గుర్తు చేస్తుండాలన్నారు. ప్రజలు అన్ని రంగాల్లో ముందుండే విధంగా ప్రజలను చైతన్య పరుస్తూ ఉండాలన్నారు. సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా కొనసాగుతున్నటువంటి మీడియా అ గౌరవాన్ని పొందే విధంగా ప్రజలతో మమేకమై ముందుకు సాగాలని కోరారు.

# రైతులకు 48 గంటల్లో ధాన్యం ధనం

*డిండి, నవంబర్ 16 ప్రభాతవార్త*

అన్నదాతకు అందలం ఇస్తూ రైతుల వద్ద ధాన్యం సేకరణ పూర్తయిన 48 గంటల్లో ధాన్యం డబ్బు ను ఖాతా కు అందజేసేలా వడ్ల కొనుగోలులో సమిష్టి కృషి జరుగుతున్నదని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. అంతే గాక..కనీస మద్దతు ధరతో రైతుల వద్ద సేకరించిన ధాన్యం ను మిల్లర్లు ఎప్పటి కప్పుడు దిగుమతి చేసుకోవాలని రఘునందన్ ఆదేశించారు. బుధవారం ఆయన డిండిలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఎందరు రైతులు వడ్లను తీసుకువచ్చారు. అందుకు సంబంధించిన వివరాలను ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు నివేదించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కేటాయించిన మిల్లులకు మాత్రమే వడ్లు పంపాలని చెప్పారు. వరిసాగుకు ఎకరాకు ఎంత ఖర్చు అవుతున్నది, ఎంత గిట్టు బాటు అవుతున్న విషయాలను పలువురు రైతులను అడిగి తెలుసుకున్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే చిరుమర్తి

*కట్టంగూర్, నవంబర్ 16 ప్రభాతవార్త*



కట్టంగూర్ మం డలం బాస్కర్ల బాయి గ్రామా నికి చెందిన టి ఆర్ఎస్ పార్టీ సీని యర్ నాయకులు యన్నా వెంకట్ రెడ్డి తండ్రి అంజిరెడ్డి అనా రోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారు భౌతికకాయానికి పూలమాల వేసి కుటుంబం సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో జడ్పీటిసి తరాల బలరామ్, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పాలడుగు హరికృష్ణ, కో ఆప్షన్ మెంబర్ షేఐ జానిపాషా, సర్పంచ్ పనస సైదులు, పరశరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వడ్డె సైదిరెడ్డి, మండల నాయకులు పులిగిల్ల వెంకన్న, గాదపాక కన్నయ్య ఉన్నారు.